# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
గురువారం
19-09-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 268
పేజీలు : 8

Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa | Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam




## పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి

**అమల్లోకి ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం**

**ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభం**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 :** పిల్లల కోసం బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్యను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రారంభించారు. పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారు ఈ పెన్షన్ ఖాతాను వినియోగించుకోవచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను ఆన్‌లైన్‌లో లేదా బ్యాంక్ శాఖను లేదా పోస్టాఫీసులో ప్రారంభించొచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాలో కనీసం రూ.1000 మదుపు చేయొచ్చు. ఎన్‌పీఎస్ విత్‌డ్రాలకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. భవిష్యత్‌లో మంచి ప్రతిఫలం అందుకోవాలనుకునేవారు ఎన్‌పీఎస్ ఖాతాను ఎంచుకోవచ్చని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో 1.86 కోట్ల మంది ఎంపిక చేసుకున్నారని, వారి మదుపు విలువ మిగతా 7లో...

## జమిలికి కేంద్ర కేబినెట్ ఓకే

రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఆమోదం

రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు

'ఒక దేశం- ఒకే ఎన్నికలు' విధానం ద్వారా ఎన్నికల ప్రక్రియ సులభతరం

ప్రజాస్వామ్య బలోపేతానికి ముందడుగు..

'జమిలి'కి ఆమోదంపై ప్రధాని మోదీ



7

## జమిలి ఆచరణాత్మకం కాదు

ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమే

జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావు

రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం

ప్రజల దృష్టి మరల్చడానికే 'జమిలి'

బీజేపీపై ఖర్గే ఘాటు వ్యాఖ్యలు

కేంద్రం నిర్ణయంపై విపక్షాల మండిపాటు..

జమిలికి బీఎస్పీ చీఫ్ మాయావతి మద్దతు



7

# ప్రతి ఒక్కరికీ విజన్ డాక్యుమెంట్ ఉండాలి



నియోజకవర్గాల వారీగా తయారు చేసుకోవాలి

గత ప్రభుత్వం ఖాళీ ఖజానా అందించింది

జీతాలు ఇచ్చేందుకు కూడా పైసా లేకుండా చేసింది

రూ.10లక్షల కోట్ల అప్పు..

రూ.లక్ష కోట్ల పెండింగ్ బిల్లులు

అయినా ధైర్యంగా ముందుకు వెళుతున్నాం

ఎన్‌డిఎ శాసనసభాపక్ష భేటీలో చంద్రబాబు వెల్లడి

వివరాలు 2లో..

చంద్రబాబు దార్శనిక నేత

ఆయన పక్కనుండి పని చేయడం అదృష్టమని

పవన్ కళ్యాణ్ వ్యాఖ్య





# క్వార్టర్ మద్యం రూ.99

అందుబాటు ధరకే తక్కువ రకం మద్యం

పక్క రాష్ట్రాల్లో ధరల ఆధారంగా సగటు ధర

నాణ్యత లేని లిక్కర్ బ్రాండ్లకు చెల్లుచీటీ

రాష్ట్రంలో 12 ఎలైట్ షాపులకు గ్రీన్‌సిగ్నల్

అక్టోబర్ నుంచి నూతన మద్యం పాలసీ

భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి పేరు

మాజీ సైనికుల కోసం 10 కోట్ల ప్రత్యేక నిధి

చిన్న పరిశ్రమల కోసం వంద కోట్లతో..

అమరావతిలో న్యాయ విశ్వవిద్యాలయం

10 శాతం షాపులు కల్లుగీత కులాలకే

వలంటీర్ల కొనసాగింపుపై అధ్యయనం

కొత్త డయాఫ్రం వాల్ పనులు మేఘాకే

అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు

రాష్ట్ర మంత్రిమండలి కీలక నిర్ణయాలు

**అమరావతి, సెప్టెంబరు 18 (మనం న్యూస్):** ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు చౌక మద్యాన్ని (చీప్ లిక్కర్) అందుబాటు ధరలకే అందించాలని టీడీపీ కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. క్వార్టర్ రూ.99కే అందుబాటులోకి తీసుకు రానుంది. సాధారణ లిక్కర్ షాపులతో పాటు కేవలం ప్రీమియం రకం మద్యం బ్రాండ్లు మాత్రమే ఉండే ఎలైట్ షాపుల ఏర్పాటుకూ ఆమోదముద్ర వేసింది. మద్యం దుకాణాల్లో పది శాతాన్ని కల్లుగీత కులాలకు కేటాయించాలని నిశ్చయించినట్లు సమాచార- పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. అక్టోబరు నుంచి నూతన మద్యం పాలసీ అమల్లోకి వస్తుందన్నారు. బుధవారమిక్కడ వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. కేబినెట్ నిర్ణయాలను వివరించారు. 2023 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 15 వరకు గ్రామ/వార్డు వలంటీర్ల - మిగతా 2లో...

# పంచాయతీలకు రూ.989 కోట్లు!

**15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు**

ఆదేశాలు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం

పంచాయతీల ఖాతాల్లో జమ చేయనున్న రాష్ట్రం

హర్షం వ్యక్తం చేస్తున్న సర్పంచులు

రెండు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు

నిబంధనలు ఉల్లంఘించి నిధులు ఖర్చు చేస్తే అధికారులతో పాటు సర్పంచ్‌లపైనా చర్యలు

గ్రామాల్లో చేపట్టే పనులపై నిఘా కోసం పోర్టల్

పీఆర్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ

వివరాలు 2లో..

## వైసీపీకి మరో భారీ షాక్

**పార్టీకి బాలినేని రాజీనామా**

**నేడు పవన్‌తో భేటీ.. జనసేనలో చేరేందుకు సిద్ధం**



**ఒంగోలు, సెప్టెంబర్ 18 (మనం న్యూస్):** వైసీపీకి మరో భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ ముఖ్యనేత బాలినేని శ్రీనివాస రెడ్డి పార్టీని వీడారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అధినేత వైఎస్ జగన్‌కు రాజీనామా లేఖను మెయిల్ చేశారు. జగన్ విధానాలు నచ్చకే రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఒంగోలులో బాలినేని మీడి యాతో మాట్లాడారు. కొన్ని రోజులుగా వైసీపీ అధిష్ఠానం వద్ద అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నాను. గురువారం జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను కలవబోతున్నాను. ఆ పార్టీలో చేరబోతున్నానని బాలినేని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయం నుంచి పార్టీ తీరుపై బాలినేని అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల అధినేత జగన్ మోహన్ రెడ్డితో సమావేశం అయ్యారు. ఆ భేటీ తర్వాత కూడా అసంతృప్తితో ఉన్నారు. వైసీపీని వీడాలని - మిగతా 2లో...



## రాహుల్‌గాంధీని అంతం చేస్తామంటారా?

అంతంత మాటలంటున్నా మౌనం వహిస్తారా

మోడీ, అమిత్ షాల మద్దతుతోనే కొందరి వ్యాఖ్యలు

బిజెపి నేతల తీరుకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా

చర్యలు తీసుకోవాలంటూ షర్మిల డిమాండ్

**విజయవాడ, సెప్టెంబర్ 18 (మనం న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపెద్ద టెర్రరిస్టు అంటూ బీజేపీ, శివసేన చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం నాడు వన్ టౌన్ గాంధీ విగ్రహం దగ్గర ఏపీసీసీ ఆధ్వర్యంలో వైఎస్ షర్మిల భారీ నిరసన చేశారు. ఆ నిరసనలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి పాల్గొన్నారు. రాహుల్ గాంధీపై అనుచిత వాఖ్యలు చేసిన బీజేపీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీసీసీ చీఫ్ - మిగతా 2లో...

## దీపావళి నుంచి ఉచిత సిలిండర్ పథకం

2

తిరుమల శ్రీవారి లడ్డూ నాణ్యత పెంచాం

వరద బాధితులకు అన్ని విధాలుగా అండగా నిలిచాం

సీఎం చంద్రబాబు వెల్లడి

## గరుడసేవ రోజు ఆర్జిత సేవలు రద్దు

**టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి**



**తిరుమల, సెప్టెంబర్ 18 (మనం న్యూస్):** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అక్టోబర్ 8వ తేదీన జరగనున్న గరు డసేవ కోసం అన్ని విభాగాల ఏర్పాట్లపై అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి బుధవారం అధికారులతో - మిగతా 2లో...

మనం



## గరుడసేవ రోజు ఆర్జిత సేవలు రద్దు

మొదటి పేజీతరువాయి...

సమీక్షా నిర్వహించారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో బుధవారం సాయంత్రం అదనపు ఈవో సమీక్ష నిర్వహించారు. గరుడ సేవ రోజులన భక్తుల సౌకర్యార్థం వయోవృద్ధులు దివ్యాంగులు, చిన్నపిల్లల తల్లిదండ్రులతో సహా అన్ని ప్రత్యేక దర్శనాలను రద్దుచేయడంతో పాటు, అన్ని ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసిందని చెప్పారు. అక్టోబర్ 7వ తేదీ రాత్రి 9 గంటల నుంచి అక్టోబర్ 9 ఉదయం 6 గంటల వరకు రెండు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను నిషేధించినట్లు తెలిపారు. గ్యాలరీలలోనికి ప్రవేశం, నిష్క్రమణ, హోల్డింగ్ పాయింట్లు, అన్నప్రసాద వితరణ, యాత్రికుల రద్దీ నిర్వహణపై చర్చించారు. పోలీసుల భద్రత, శ్రీవారి సేవకుల సేవలు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచడం, భక్తుల రవాణా, పార్కింగ్, బారికేడింగ్ తదితర అంశాలపై అదనపు ఈవో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలో టీటీడీ సీఇ సత్యనారాయణ, తిరుమలలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు రూ.989 కోట్లు!

**అమరావతి, సెప్టెంబర్ 18 (మనం న్యూస్):** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు మహర్దశ పట్టింది. కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో జవసత్వాలు నింపుతోంది. పంచాయతీలను గాలికొదిలేసిన వైసీపీ ప్రభుత్వం.. విద్యుత్ చార్జీల పేరుతో వాటి నిధులను నేరుగా వాడేసింది. పంచాయతీల ఖాతాల్లో ఒక్క పైసా కూడా లేకపోవడంతో బ్లీచింగ్ పౌడర్ కూడా కొనుగోలు చేయలేని దుస్థితి నెలకొంది. దీనికితోడు ఎక్కడైనా పనులు చేసి, సీఎఫ్ఎంఎస్‌లో బిల్లులు పెడితే ఆర్థికశాఖ డబ్బులు విడుదల చేసేది కాదు. ఇచ్చిన నిధులు సద్వినియోగం కాకపోవడంతో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలను కేంద్రం బ్లాక్లిస్ట్‌లో పెట్టింది. దీంతో గతంలో రావాల్సిన ఆర్థికసంఘం నిధులు నిలిచిపోయాయి. దీనిపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేంద్ర అధికారులతో సంప్రదించి లైన్ క్లియర్ చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్, కమిషనర్ కృష్ణతేజ చొరవ తీసుకుని రాష్ట్రానికి ఆర్థిక సంఘం నిధులు త్వరగా తీసుకురావడానికి కృషి చేశారు. వీరి ప్రయత్నాలు ఫలించడంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు మొదటి విడతగా రూ.989 కోట్లు మంజూరు చేస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల ఖాతాల్లో నేరుగా జమచేయనుంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ సర్పంచ్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి సర్కారు వచ్చిన తర్వాతే ఆర్థిక సంఘం నిధులకు మోక్షం కలిగిందని, దీంతో గ్రామ పంచాయతీలకు సుమారు రూ.2వేల కోట్లు వచ్చినట్లయిందని పేర్కొంటున్నారు. ఈ నిధులు జమ అయిన తర్వాత పంచాయతీల్లో చేపట్టే పనులపై నిఘా ఉంటుందని కమిషనర్ కృష్ణతేజ తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోర్టల్ను రూపొందించామని, ఇప్పటికే రెండు పంచాయతీల్లో పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేశామని పేర్కొన్నారు. త్వరలో ఈ పోర్టల్ను అమల్లోకి తెచ్చి పంచాయతీల్లో లెక్కలు పక్కాగా, పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. నిబంధనలు ఉల్లంఘించి ఖర్చు చేస్తే అధికారులతో పాటు సర్పంచ్లపైనా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

## వరదబాధిత రైతులకు ప్రభుత్వం శుభవార్త

**అమరావతి, సెప్టెంబర్ 18 (మనం న్యూస్):** ఏపీలో వరద బాధితులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో అధిక వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యానవన పంటలకు జరిగిన నష్టపరిహారంలో భాగంగా 5 కోట్ల 78 లక్షల 18 వేల రూపాయలను విడుదల చేశారు. వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో చాలా మేరకు రహదారులు ధ్వంసమయ్యాయి. ఈ దెబ్బతిన్న రాష్ట్ర హైవేలకు ప్యాచ్ వర్క్ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేసింది. రూ. 290.40 కోట్లు నిధులు విడుదల చేస్తూ రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రతి ఒక్కరికీ విజన్ డాక్యుమెంట్ ఉండాలి



**అమరావతి, సెప్టెంబర్ 18 (మనం న్యూస్):** రాష్ట్రానికి రూ.10లక్షల కోట్ల అప్పు.. రూ.లక్ష కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... గత ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేసింది, కేంద్రం నిధులను పక్కదారి పట్టించిందని విమర్శించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్లు రూపొందించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ధికారంలోకి వచ్చినప్పుడు ఖజానాలో ఎక్కడా డబ్బులు లేవు. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి. అయినా ధైర్యంతో ముందు కెళ్తున్నాం. వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన దిశగా పనిచేస్తున్నాం. కేంద్ర సహకారం లేకపోతే రాష్ట్రం అభివృద్ధి చెందదు. కేంద్ర సహాయం వెంటిలేటర్‌పై ఉన్న వ్యక్తికి ఆక్సిజన్ లాంటిది. మూడు పార్టీల సమష్టి కృషితోనే ఇంతటి ఘన విజయం సాధించాం. నా జీవితంలో ఎన్నడూ చూడని విజయమిది. 151 సీట్లు ఉన్నాయని విర్రవీగిన వారు.. 11 సీట్లకే పరిమితమయ్యారు అదే ప్రజాస్వామ్యం అని చంద్రబాబు అన్నారు. సీఎం చంద్రబాబు దార్శనికుడు.. అను నిత్యం తనను ఆశ్చర్యపరుస్తూనే ఉంటారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. వందరోజుల్లో చాలా హామీలు నెరవేర్చాం. పింఛన్ పెంచేందుకు ఖజానాలో డబ్బులు లేవు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పింఛన్లు పెంచాం. సంక్షేమంలో తిరుగులేని చరిత్ర సృష్టించాం. గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సరైన సమయానికి వచ్చేవి కావు. నిర్జీవమవుతున్న పంచాయతీలకు సీఎం రూ.1,452 కోట్లు ఇచ్చారు. వైసీపీ సర్పంచ్‌లు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు ఇస్తాం. అన్న క్యాంటీన్ల వల్ల పేదలు, కార్మికులకు లాభం జరుగుతుంది. గత ప్రభుత్వానికి అన్న క్యాంటీన్లను ఎలా మూసివేయాలని పించింది? ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేసి పేదల భూములను రక్షించిన సీఎంకు కృతజ్ఞతలు. చంద్రబాబు ఓపిక నన్ను ఆశ్చర్యపరుస్తుంది. పాతికేళ్ల యువకుడు కూడా చంద్రబాబులా కష్టపడలేరు. సీఎం బురదలో దిగి నడుస్తుంటే.. వైసీపీ విమర్శలు చేస్తుంది. ఆయన చేసే మంచి పనులను గుర్తించి అండగా ఉంటాం అని పవన్ కల్యాణ్ అన్నారు. సీఎం చంద్రబాబుపైఅక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచినప్పుడు షూటింగ్‌లకు వెళ్లలేదని పవన్ కల్యాణ్ తెలిపారు. చంద్రబాబుకు అపారమైన అనుభవం ఉందని.. ప్రతిపక్షంలో ఉన్నా కూడా ఏనాడూ ఆయన కళ్లలో భయం కనిపించలేదని అన్నారు. 'సమష్టి కృషితో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. మొదటి నుంచి 160 స్థానాలు గెలవాలని చంద్రబాబు చెబుతూనే ఉన్నారు. చంద్రబాబులో భయం లేదు. అపారమైన అనుభవం ఉంది. బాబు తన జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. మాజీ సీఎం జగన్, వైసీపీ నేతలు.. చంద్రబాబు కుటుంబ సభ్యుల్ని అవమానపరిచారు. కేబినెట్లో తీసుకున్న నిర్ణయాలకు ఆయన్ని బలి చేశారు. రాజమండ్రి జైల్లో కలిసినప్పుడు ఆయన గుండె ధైర్యాన్ని చూశా. బాబులో ఆత్మస్థైర్యం ఏనాడూ దెబ్బతినలేదు. పాలన ఎలా ఉండాలో బాబు పక్కనే ఉండి నేర్చుకోవాలనుకున్నా. జైల్లో ఉన్నప్పుడు నేను సినిమా షూటింగులకు కూడా వెళ్లలేదు. షూటింగ్‌కు రావాలని ప్రొడ్యూసర్లు అడిగినా నేను రానని చెప్పా. విభజన కాలం నుంచి జగన్ పాలన వరకు రాష్ట్రం నలిగిపోతూనే ఉంది. చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం చాలా ఆనందంగా ఉంది' అని పవన్ తెలిపారు.

## క్వార్టర్ మద్యం రూ.99

మొదటి పేజీతరువాయి...

సర్వీస్‌ను పొడిగిస్తూ జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కేబినెట్ విభేదించిందన్నారు. వలంటీర్ల వ్యవస్థ కొనసాగింపుపై లోతైన అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. వార్తా పత్రిక కొనుగోలు కోసం వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు నెలకు రూ.200 చొప్పున అదనపు ఆర్థిక సాయం అందించేందుకు గత ప్రభుత్వం ఇచ్చి న ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని చేసిన ప్రతిపాదనలను కూడా కేబినెట్ ఆమో దించిందని తెలిపారు. 'రాజకీయ లబ్ధి కోసం, ఎవరికో ఆర్థిక లబ్ధి చేకూర్చేందుకు ఇచ్చి న ఈ జీవోల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.205 కోట్ల నష్టం వాటిల్లింది. దీనిపై కమిటీ వేసి పూర్తి వివరాలను సేకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. భోగాపురం ఎయిర్పో ర్టుకు అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంగా నామకరణం చేస్తూ అసెంబ్లీ ఉభయ సభల ముందుంచే తీర్మానం, కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడా నికి చేసిన ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించింది' అని చెప్పారు.

### మంత్రివర్గం మరిన్ని నిర్ణయాలివీ..

పోలవరం కొత్త డయాఫ్రం వాల్ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థకే అప్పగించేందుకు ఆమోదం. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు. తీవ్ర గుండెపోటు... ఎస్టీ-ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ (స్టెమీ) వస్తే అందించాల్సిన ప్రాథమిక అత్యవసర చికిత్సలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయం. కమ్యూనిటీ స్థాయిలో సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు. కేంద్రం ఆధ్వర్యంలోని క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ స్కీం కింద అందే లబ్ధిని రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు అందజేసి వాటిని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 100 కోట్లుతో కార్పస్ ఏర్పాటు. ఈ క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ స్కీం ద్వారా సుమారు 35 వేల కొత్త గ్రీన్ఫీల్ ప్రాజెక్టులకు ప్రయోజనం.

ప్రతి ఇంటా ఒక ఎంఎస్ఎంఈ ఔత్సాహిక పారిశ్రామికవేత్తను తయారుచేయాలన్న ఆకాంక్ష నెరవేరేందుకు ఆయా పరిశ్రమలకు 50 ఎకరాల కంటే తక్కువ భూములు కేటాయించేందుకు ఆమోదం.

మాజీ సైనికులు, యుద్ధ వికలాంగ సైనికులు, యుద్ధ వితంతువులు, మాజీ సైనిక వితంతువులు.. వారిపై ఆధారపడిన వారి స్వయం సమృద్ధి, సహాయ పునరావాసం కోసం సొంత పీడీఎఫ్ ఖాతా నుంచి రూ.3 కోట్ల కార్పస్ నిధితో ఆంధ్రప్రదేశ్ ఎక్స్ సర్వీమెన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రిమండలి ప్రతిపాదన. ఈ కార్పస్ నిధిని రూ.10 కోట్లకు పెంచుతూ ముఖ్యమంత్రి ఆమోదం.

అమరావతిలో కృత్రిమ మేధ (ఏఐ) విశ్వవిద్యాలయం, స్కిల్లింగ్ అకాడమీని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీని.. యూజీసీ నిబంధనల ప్రకారం డీమ్డ్ టు బీ యూనివర్సిటీగా మార్పు చేసేందుకు అవసరమైన నిరభ్యంతర పత్రాన్ని (ఎన్వోసీ) ప్రభుత్వపరంగా జారీచేసేందుకు ఆమోదం.



రాష్ట్రంలోని బీసీలకు చట్టసభల్లో సమానమైన ప్రాతినిధ్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో వారికి 33 శాతం రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదనలను కేంద్రం ఆమోదానికి పంపాలని నిర్ణయం.

సహకార సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964లో క్లాజ్(ఐ-1)ను తొలగించి సెక్షన్ 2లో క్లాజ్(ఎన్-ఐ)ను చేర్చే చట్ట సవరణ ప్రతిపాదనకు ఆమోదం. అలాగే సెక్షన్ 21ఏ లోని సబ్సెక్షన్ (1ఏ)ని తొలగించడంతో పాటు 115-ఈ సవరణకు సంబంధించిన ముసాయిదా బిల్లుకూ ఆమోదం.

గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన రైతు భరోసా కేంద్రాల పేరును రైతు సేవా కేంద్రంగా మార్చుతూ ఇప్పటికే జారీచేసిన జీవోకు ధ్రువీకరణ.

అక్టోబరు మొదటి వారం నుంచి నూతన మద్యం పాలసీ అమలు. దీని కాలపరిమితి రెండేళ్లు. మద్యం ధరలు, రిటైల్ వ్యాపారం, పన్నులపై కేబినెట్ సబ్కమిటీ వేసిన సిఫారసులకు ఆమోదం. రాష్ట్రంలోని 3,736 మద్యం దుకాణాల్లో కల్లుగీత కులాలకు 10 శాతం కేటాయింపు. ఈ రిజర్వ్డ్ దుకాణాలకు ప్రత్యేక మార్గదర్శకాలు, నోటిఫికేషన్ల జారీ.

బిట్స్ పిలానీ వంటి విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాష్ట్రంలో రూ.వెయ్యి కోట్లతో విద్యాసంస్థల ఏర్పాటు.

సుప్రీంకోర్టు లాయర్ల ఆధ్వర్యంలో బెంగళూరులో మాదిరిగా అమరావతిలో కూడా లా యూనివర్సిటీ ఏర్పాటు.

సాధారణ పరిపాలన విభాగం-ముఖ్యమంత్రి సహాయనిధి కేసులు, సీఎం ఫిర్యాదులు తదితర అంశాలను పరిష్కరించేందుకు అవసరమైన యంత్రాంగం పటిష్ఠానికి జూన్ 12 నుంచి ముఖ్యమంత్రి కార్యాలయంలో వివిధ కేటగిరీల్లో 58 పోస్టులను తాత్కాలికంగా ఏర్పాటు చేసేందుకు ఇచ్చిన జీవో 78కి ఆమోదం.

కౌలు రైతులకు కౌలు కార్డులు అందించేందుకు నిర్ణయం. కౌలు రైతుల సంతకాలు తప్పనిసరి కాకుండా కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకోవడానికి కేబినెట్ ఆమోదం.

# రాహుల్‌గాంధీని అంతం చేస్తామంటారా?

మొదటి పేజీతరువాయి...

వైఎస్ షర్మిల, మస్తాన్ వలీ, జేడీ శీలం, నరహరశెట్టి నరసింహారావు, కొలనుకొండ శివాజి ధర్నాలో పాల్గొన్నారు. మోదీ కేడీ, కిలాడి అంటూ నినాదాలు చేశారు. నోరు పారేసుకున్న నేతలపై అనర్హత వేటు వేయాలని ఈ సందర్భంగా షర్మిల డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాహుల్ వాస్తవాలు మాట్లాడితే తీవ్రవాదం అంటారా అని మండిపడ్డారు. ఆయన అడిగిన అంశాలపై సమాధానాలు చెప్పే ధైర్యం ఉందా అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. అదే తీవ్రవాదులకు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ బలయ్యారన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ అని.. మంటలు రేపి అందులో చలి కాచుకుంటారని దుయ్య బట్టారు. ముస్లింలు, దళితులకు అన్యాయం చేసిన పార్టీ బీజేపీ అని వ్యాఖ్యలు చేశారు. అగ్రవర్ణాలకే అన్ని కాంట్రాక్టులు కట్టబెట్టారని ఆరోపించారు. అట్టడుగు వర్గాలవారి కోసం బీజేపీ ఎప్పుడైనా పనిచేసిందా అని ప్రశ్నించారు. ప్రధాన పోస్టుల్లో ఎంతమంది ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్ల పాలనలో దళితులపై 35శాతం దాడులు జరిగాయన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారన్నారు. బీజేపీ దారుణాలను ఎత్తిచూపి ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. నేడు రాహుల్ గాంధీకే బీజేపీ నేతలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్‌పై నోరుపారేసుకున్న నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రతిపక్ష నేత అని, అలాంటి వ్యక్తిని చంపాలని బీజేపీ నాయకులు కామెంట్స్ చేస్తుంటే ఆ పార్టీ అధిష్ఠానం అస్సలు స్పందించడం లేదని వైఎస్ షర్మిల అన్నారు. బీజేపీ నేతలు ఇంత దారుణంగా కామెంట్స్ చేస్తున్నా మోదీ, షా లు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా వారి డైరెక్షన్ లోనే జరుగుతుందని షర్మిల అన్నారు. ఈ దుర్మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని.. వారి ద్వేష పూరిత మాటలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో ఎవరు తీవ్రవాదులు? ఏది తీవ్రవాదం? ఈ దేశంలో అట్టడుగు వర్గాల వాళ్ళు 90 శాతం మంది ఉన్నారు. వాళ్లకు అభివృద్ధిలో వాటా లేదని చెప్పడం తీవ్రవాదమా? అందరికీ సమాన అవకాశాలు ఉండాలి అని చెప్పడం తీవ్రవాదమా? ఏది తీవ్రవాదమో బీజేపీ సమాధానం చెప్పాలి. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ. త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీ. అన్ని కులాలను, మతాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ. ప్రజల హక్కుల కోసం పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ. అన్ని మతాలకు, కులాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ గురించి నీచంగా బీజేపీ మాట్లాడుతుంది. రాహుల్ గాంధీని తీవ్రవాది అంటున్నారని షర్మిల మండిపడ్డారు. రాహుల్ అమ్మమ్మ, నాన్న ఇద్దరు తీవ్రవాదుల చేతుల్లో బలి అయ్యారు. ఈ విషయం బీజేపీకి తెలియదా? రాహుల్ గాంధీ ఈ దేశంలో ప్రేమను నింపిన నాయకుడు. రాహుల్ గాంధీ పేరు ఉచ్చరించే హక్కు బీజేపీకి లేదు. బీజేపీ అంటే మతతత్వ పార్టీ. మత చిచ్చు పార్టీ. బీజేపీ తీవ్రవాదుల పార్టీ. మతాల మధ్య చిచ్చుపెట్టాలి.. అందులో చలి కాచుకోవాలి. ఇదే బీజేపీ సిద్దాంతం. ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం బీజేపీ తీవ్రవాది పార్టీ అనడానికి నిదర్శనం కాదా? కేవలం అగ్ర వర్ణాలకు కొమ్ము కాయడం తీవ్రవాదం అనిపించుకోదా? అణగారిన వర్గాలను తొక్కాలని బీజేపీ చూస్తుంది. ఈ దేశంలో రిజర్వేషన్లు గురించి మాట్లాడే హక్కు బీజేపీకి లేదని అన్నారు. బీజేపీ అంటే భారతీయ జుమ్లా పార్టీ. బీజేపీ అంటే భారతీయ జూట పార్టీ. రాహుల్ గాంధీ గారి వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరించింది. ఈ దేశంలో బీజేపీకి మించిన వేర్పాటువాదుల పార్టీ ఇంకోటి ఉందా? మసీదుల మీద, చర్చ్ ల మీద, క్రిస్టియన్లు, ముస్లిం ల మీద ఊచ కోత కోసిన టెర్రరిస్టు పార్టీ ఈ బీజేపీ కాదా? ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం అని చెప్పడం టెర్రరిజం అనరా? ఈ దేశంలో అగ్రవర్ణాల కొమ్ము గాస్తున్నది బీజేపీ కాదా? కేవలం 10 శాతం మంది మీ తొత్తుల చేతుల్లోనే భారతీయ వ్యాపారం మొత్తం కేంద్రీకృతం కాలేదా? కేంద్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి పోస్టుల్లో ఎంత మంది దళిత, గిరిజనులు ఉన్నారు? వెనుక బడిన విద్యార్థులకు స్కాలర్ షిప్స్ 40 శాతానికి ఎందుకు తగ్గించారు? ఓబీసీ విద్యార్థుల స్కాలర్ షిప్ లు ఎందుకు 15 శాతానికి తగ్గించారు? దళిత మహిళకు ప్రయోజనం చేకూర్చే కేంద్ర పథకాల నిధులను 20 శాతానికి ఎందుకు కోత పెట్టారు? 10 ఏళ్లుగా దేశ వ్యాప్తంగా దళిత గిరిజన మహిళలపై అత్యాచారాలు 15 నుంచి 32 శాతానికి ఎలా పెరిగాయి? వీటికి బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి. బీజేపీని హెచ్చరిస్తున్నం.. మర్యాదగా రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.



## వైసీపీకి మరో భారీ షాక్

మొదటి పేజీతరువాయి...

నిర్ణయం తీసుకున్నారు. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో బాలినేని శ్రీనివాస రెడ్డి గురువారం సమావేశం కానున్నారు. ఆ భేటీ తర్వాత జనసేన పార్టీలో చేరికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. వైసీపీ అధినేత జగన్‌తో బాలినేని శ్రీనివాస రెడ్డికి సాన్నిహిత్యం ఉంది. వైసీపీ ముఖ్యనేత వైవీ సుబ్బారెడ్డి సోదరిని బాలినేని వివాహం చేసుకున్నారు. దివంగత వైఎస్ఆర్, జగన్ మోహన్ రెడ్డికి బాలినేని బంధువు కూడా అవుతారు. ఒంగోలు అసెంబ్లీ నుంచి బాలినేని 1999, 2004, 2009, 2012లో నాలుగుసార్లు పోటీ చేసి గెలుపొందారు. 2012లో బాలినేని శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి, వైసీపీలో చేరారు. 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి దామచర్ల జనార్ధన రావు చేతిలో ఓడిపోయారు. 2019లో మాత్రం టీడీపీకి అభ్యర్థి జనార్ధన రావును ఓడించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడింది. ఆ వెంటనే బాలినేని శ్రీనివాస రెడ్డికి మంత్రి పదవి దక్కింది. రెండేళ్లు అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా పనిచేశారు. 2023లో మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ సమయంలో బాలినేని మంత్రి పదవి పోయింది. అప్పటి నుంచి పార్టీతో అంటిముట్టనట్టుగానే వ్యవహరిస్తు న్నారు. బాహాటంగానే విమర్శలు చేశారు. బాలినేనితో వైసీపీ పెద్దలు పలుమార్లు చర్చలు జరిపారు. అయినప్పటికీ నో యూజ్. చివరికి పార్టీని వీడారు. వాస్తవానికి గత ఎన్నికల సమయంలోనే బాలినేని పార్టీ వీడతారనే ప్రచారం జరిగింది.


## దీపావళి నుంచి ఉచిత సిలిండర్ పథకం

**అమరావతి, సెప్టెంబర్ 18 (మనం న్యూస్):** రాష్ట్రంలో మహిళలకు ఎన్డీయే ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రకటించిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని దీపావళి పండుగ సందర్భంగా అమలు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఇదే విషయాన్ని ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మహాశక్తి పథకం కింద పేదలకు ఉచితంగా మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్దిదారులకు.. ప్రతి ఇంటికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ప్రభుత్వం అందించనుంది. దీపావళికి ఉచిత గ్యాస్ ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. సంక్షేమ పథకాలన్నీ ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తానని స్పష్టం చేశారు. 'వరదల్లో ప్రజలు పడిన కష్టాలు చూసి నేను చలించిపోయాను. పది రోజులపాటు అక్కడ ఉండి సాధారణ పరిస్థితి నెలకొన్న తర్వాత వెళ్ళాను. ప్రపంచ వ్యాప్తంగా వరద బాధితులను ఆదుకునేందుకు పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారు . సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు సర్వశక్తులు ఒడ్డాం. వరదల్లో నష్టపోయిన వారందరినీ అన్ని విధాలుగా ఆదుకుంటున్నాం. వరదల్లో దెబ్బతిన్న వారికి 45 ఏళ్లలో నేనెప్పుడూ ఇంత ప్యాకేజీ ఇవ్వలేదు. పంటలకు హెక్టార్‌కు రూ.25 వేలు ఇస్తున్నాం. వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరికి సహాయం అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం హయాంలో తిరుమల లడ్డూ నాణ్యత పడిపోయింది. జంతువుల నెయ్యితో లడ్డూ తయారు చేశారు. ఇప్పుడు మేం స్వచ్ఛమైన నెయ్యి వాడుతున్నాం అని' సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ రోజు జరిగిన మంత్రివర్గ సమావేశంలో చాలా సమస్యలకు శ్రీకారం చుట్టామని వివరించారు.

## పది సంవత్సరాల తర్వాత పీసా గ్రామ సభలు



**పెదబయలు, సెప్టెంబర్ 18 (మనం న్యూస్):** పది సంవత్సరాల తర్వాత పీసా గ్రామ సభలు గ్రామస్థాయిలోనే సర్వాధికారాలు పీసా గ్రామసభ ద్వారానే పంచాయితీ సర్వాధికారాలు కలిగే ఏకైక పిసా గ్రామసభ వెన్నెల 24న ప్రారంభం కానుంది గిరిజన ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆదివాసి కన్వీనర్ కే బొంజుబాబు ప్రకటనలో పేర్కొన్నారు.అల్లూరి జిల్లా పెదబయలు మండలం ఆయన మాట్లాడుతూ 23 గ్రామ పంచాయతీలకు గాను ఏజెన్సీ పాలన అభివృద్ధి జరగాలి అంటే పిసా గ్రామ సభలు జరగాలి ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం పూర్తిస్థాయిలో అమలు జరగాలి, 1/70 చట్టం నిబంధనలు రాజ్యాంగబద్ధం ఆదివాసులు ఉనికి కాపాడుతుంది, ఆదివాసులు స్థానిక పాలన కొరకు ఆదివాసులు భూ రక్షణ కోసం, అటవీ భూభాగాన్ని పూర్తిగా రక్షించుకోవచ్చు అని, ఆయన తెలిపారు, అటవీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి చిన్న అడవులను రక్షించి పెంచడం అడవులతో మా ఆదివాసులు సంబంధం అవినాభా వ సంబంధాలు ఉంటాయని తెలిపారు. పిసా గ్రామ సభల ద్వారా పర్యావరణ పరిరక్షణ కాపాడు కొన్ని బాధ్యత మన అందరి మధ్య ఉంటుందని తెలిపారు. దేశ గ్రామం సభల ద్వారా గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నాయి, అని అందరి సమక్షంలో గుర్తించవచ్చు, ప్రభుత్వ పథకాలు అందాలి లబ్ధిదారులకు అందేలా తీర్మానం చేసి పంపవచ్చు, పిసా గ్రామసభల ద్వారా గిరిజనేతరుల నుండి మనం భూమిని కాపాడుకోవచ్చు, మన సాంస్కృతిక సాంప్రదాయాలు ఆచరాలు కట్టుబాట్లు కాపాడుకోవచ్చు, స్థానిక పాలన చేసే హక్కులు ఉంటాయి పంచాయతీ పరిధిలో సమస్యలను గుర్తించే తీర్మానం చేసే అధికారం ఉంటుందని, స్థానిక పాలన చేసే హక్కులు ఉంటాయి పంచాయతీ పరిధిలో సమస్యలను గుర్తించే తీర్మానం చేసే అధికారం ప్రజలకు ఉంటుందని ఆయన తెలిపారు. కాబట్టి ఈనెల 24 నుండి అక్టోబర్8 వరకు పిసా గ్రామసభలు నిర్వహిస్తారని వీటి పై ప్రజలందరూ చైతన్యవంతులై స్థానిక ఓటర్లతో అవగాహన కలిగి గ్రామ సభల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతంగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్స్ కె కామరాజు శ్రీను పాల్గొన్నారు.



# వీడిన హత్య కేసు మిస్టరీ

- ఆరుగురు నిందితులను అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు
- విలేకరుల సమావేశంలో డిఎస్పి రవి



**సూర్యపేట,సెప్టెంబర్ 18(మనం ప్రతినిధి) :** ఈనెల 10వ తేదీన నాగారం మండల పరిధిలోని కొత్తపల్లి కాల్వ వద్ద యువకుని గొంతు కోసి హత్య చేసిన నిందితులను నాగారం పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హత్యకు సంబంధించిన డీఎస్పీ రవి బుధవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి.. మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన డి.కొత్తపల్లి ఎస్సారెస్పీ కల్వవ గట్టున మృతుడు కిరణ్ మృతదేహం లభించినది, దీనిపై నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. దర్యాప్తు లో భాగంగా 17 వ తేదీ రాత్రి 10 గంటలసమయంలో నిందితులు ఏ1 పత్తేపురం విజయ్, ఏ2 వడ్డే పున్నం, ఏ 3 దుర్గం సైదులు, ఏ 4 ఎడ్ల చంద్రశేఖర్, ఏ 5 మామిడి ఎల్లయ్య, ఏ 6 దుర్గం బాబు లను ఏ 3 దుర్గం సైదులు కేతపల్లి మండలం బొప్పారం లో నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు ఇందులో భాగంగా నిందితుడు ఏ 1 పత్తేపురం విజయ్ వయసు 32 సంవత్సరంలో వ్యవసాయం చేపల వ్యాపారం చేస్తూ తిరుమలగిరి పట్టణంలో నివాసముంటున్నాడు అని తనకి దేవరుప్పుల మండలము గొల్లెపల్లి గ్రామ నికి చెందిన యాదగిరి కూతురు సుమలతతో ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని తెలిపారు. అయితే సుమలత తన తండ్రి చనిపోయిన కారణంగా తండ్రి ఇంటి వద్ద ఉంటుంది, విజయ్ కి భార్య సుమలతపై అనుమానం ఉన్నది. మృతుడు కిరణ్ కుమార్ కు తన భార్యతో అక్రమ సంబంధం ఉందనే అనుమానం కలిగినది. తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్న కిరణ్ ను ఎలాగైనా అడ్డు తొలగించాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం తన సొంత బావైనా దుర్గం సైదులును, సంప్రదించి దూర బంధువులైన దుర్గం బాబు, మామిడి ఎల్లయ్య, స్నేహితులు అయిన వడ్డే పున్నం, చంద్రశేఖర్ లను సంప్రదించి వారందరినీ తిరుమలగిరి పిలిపించి ఇక్కడ ఎస్టేట్ నందు కిరణ్ ను చంపడానికి పథకం వివరించాడు. పథకం ప్రకారం ఈనెల 10వ తేదీన ఫతేపురం విజయ్ తన బావతో కలిసి మృతుడు కిరణ్ పై రెక్కీ నిర్వహించడం జరిగిందని రోజువారిగానే కిరాయికి వెళ్లిన మృతుడు రాత్రి సమయంలో కచ్చితంగా తిరిగి వస్తాడని నేరస్తులందర్నీ తిరుమల హిల్స్ సిసి రోడ్డుకు రప్పించి అదే రోజు ఎవరు ఏమి చేయాలో వివరించాడు. పథకం ప్రకారం శ్రీకాంతను అతని దగ్గర స్విఫ్ట్ డిజైర్ కారును నకిరేకల్ వెళ్తున్నాను అని అబద్ధం చెప్పి సెల్ఫ్ డ్రైవింగ్ తీసుకున్నాడు. కారునందు ముందే తెచ్చి పెట్టుకున్న నైలాన్ తాడు కూరగాయల కత్తి చాపలు నరికే కత్తి ముంజలు నరికే కత్తులను వెంట తెచ్చుకోవడం జరిగిందని నిందితులు అందరూ కలిసి తిరుమల హిల్స్ సిసి రోడ్డు ఎంట్రెన్స్ వద్దకు పథకం లో భాగంగా పున్నం చంద్రశేఖర్ను బైక్ మీద సాయిబాబా గుడి వద్దకు వెళ్లి గుడి ఎదురుగా కిరణ్ బైకు తీసుకుని బయలుదేరగానే సమాచారం ఇవ్వాలని సైదులు కారు డ్రైవింగ్ చేయాలని కిరణ్ బండి మీద వస్తుంటే అడ్డుగా కారు పెట్టి ఆపాలని చెప్పాడు ఎల్లయ్య వెనకాలే వచ్చి పున్నం మరియు చంద్రశేఖర్ లతో కలిసి తాడుతో కట్టేసి కారులో వేయాలని బాబు మెయిన్ రోడ్డు పై ఉండి ఎవరైనా వస్తే చెప్పాలని వివరించాడు ఇంతలోనే మృతుడు తన బైక్ పై రాగానే అందరూ కలిసి అడ్డగించి విజయ్ కారులో ఉన్న చేపల కత్తితో దాడి చేసి వెంటనే అందరూ కలిసి మృతుని బలవంతంగా కారులో ఎక్కించి డి కొత్తపల్లి ఎస్సారెస్పీ కాలువ కట్టమీద కొంత దూరం తీసుకెళ్లి అక్కడ హత్య చేయడం జరిగిందని అన్నారు. అనంతరం హత్యకు ఉపయోగించిన ఆయుధాలను శాలిగౌరారం మండలం మాధవరం కు చెందిన నీల కుంట చెరువు అలగు పక్కన పొదలల్లో పడవేసినారు నిందితులను నకిరేకల్ మండలం కాసనగోడు బొప్పారం గ్రామం వద్ద నాగారం సిఐ నాగారం ఎస్సై తన సిబ్బందితో కలిసి అరెస్టు చేసినారు. వీరిని విచారించగా ఫతేపురం విజయ్ తన భార్య సుమలతతో కిరణ్ కు అక్రమ సంబంధం ఉన్నదని భావించి పథకం ప్రకారం హత్య చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు. వెంటనే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి తెలిపారు. కేసు చేదనలో బాగా పనిచేసిన సిబ్బంది అందరినీ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించినట్లు డిఎస్పి వెల్లడించారు.

## యన్‌యంయంయస్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ



**సూర్యాపేట,సెప్టెంబర్ 18(మనం ప్రతినిధి) :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉచితంగా అందించే ఎన్ ఎం ఎం ఎస్ స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకోవాలని టిపియూఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి యామా రమేష్ లు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో టిపియుయస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా అందించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష కు సంబంధించిన స్టడీ మెటీరియల్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టి పి యూఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తపస్ తన వంతు సామాజిక బాధ్యతగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేయనుందని ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని అందరూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వినియోగించుకొని స్కాలర్షిప్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనపరచవలసినదిగా కోరారు. గత సంవత్సరం తమ సంఘం ఆధ్వర్యంలో అందించిన స్టడీ మెటీరియల్ వినియోగించుకొని చాలామంది విద్యార్థులు స్కాలర్షిప్ టెస్టుకు అర్హత పొందారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కే. అశోక్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ ఎర్రం శెట్టి రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించాలి



**మునుగోడు, సెప్టెంబర్ 18 (మనం న్యూస్) :** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గూడపూర్ గ్రామంలో బుధవారం రోజున బెల్ట్ షాపులలో మద్యం అమ్మరాదని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. స్వచ్ఛందంగా బెల్ట్ షాపులు మూసివేయాలని పూర్తిగా మద్యం అమ్మకాలను నిషేధించి అందరికి ఆదర్శంగా ఉం డాలని ప్రతిజ్ఞ చేపించారు. గ్రామాలలో మద్యం అమ్మకాలను పూర్తిగా నిషేధించాలనేదే ఎమ్మెల్యే లక్ష్యమని ఈ మేరకు ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ సీనియర్ నాయకులు నన్నూరి విష్ణువర్ధన్, పోలగొని సత్యం, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క వెంకన్న యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పరి యాదగిరి, సింగపంగం మల్లయ్య, దేశిడి యాదయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు గుత్తా అమిత్ రెడ్డి ఆర్థిక సహాయం



**చిట్యాల, సెప్టెంబర్ 18 (మనం న్యూస్) :** ఇటీవల ఉరుమడ్ల గ్రామానికి చెందిన వల్లమల్ల నర్సమ్మ వయస్సు80 (మందుగల జయమ్మ తల్లి) మరియు కోనేటి యాదమ్మ వయస్సు (50) మృతి చెందగా ఒక్కో కుటుంబానికి 10,000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేసిన తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి వారితో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, జనపాల శ్రీను, ఉయ్యాల నరేష్, మర్రి రమేష్, మర్రి శ్రీకాంత్, మేడబోయిన శ్రీనివాస్, కురుపటి లింగయ్య, మర్రి అశోక్, మందుగుల కుమార్, పల్లపు రామకృష్ణ, మాదగోని నరేష్ ,బొడ్డు నర్సింహ,బొడ్డు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సర్వే నిర్వహించి ఓటర్ జాబితా సరి చేయాలి

- ఈనెల 21 వరకు ఆభ్యంతరాల స్వీకరణ
- మండల స్థాయి సమావేశాలకు రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆహ్వానించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్



**సూర్యాపేట, సెప్టెంబర్ 18(మనం ప్రతినిధి) :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల అనుసారం ఈనెల 13న ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ జాబితాలపై ఈనెల 21 వరకు అభ్యంతరాలు ఆక్షేపణం ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించే అవకాశం ఉందని జిల్లా ఎన్నికల అథారిటీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం జిల్లా సమీకృత కార్యాలయం నందు కలెక్టర్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ముసాయిదా జాబితాలను స్థానిక గ్రామపంచాయతీ మండల అభివృద్ధి కార్యాలయంలో జాబితా ప్రదర్శించడం జరిగిందని అట్టి జాబితా పై అభ్యంతరాలు ఆక్షేపణలు ఉంటే ఈనెల 21లోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని అన్నారు. పార్టీ అభ్యంతరాలను పరిశీలించి ఈనెల 26 లోగా పరిష్కరించడం జరుగుతుందని తుది ఫోటో ఎలక్ట్రాన్ జాబితాను ఈనెల 28న ఆయా గ్రామపంచాయతీ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రదర్శించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రస్తుత జాబితా సాఫ్ట్ గా పైన రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని అదేవిధంగా 18న జిల్లా. 19న మండల స్థాయిలో జరిగే సమావేశాలకు అన్ని పార్టీల ప్రజాప్రతినిధులను తప్పక ఆహ్వానించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటరు జాబితా సరిచేయాలని, మరణించిన వారి పేర్లు తొలగింపు, అడ్రస్ చెంజ్ ఆన్లైన్లో వచ్చిన ఫామ్స్ ని విచారణ చేసి ఐటి టూల్స్ ద్వారా సరిచేయాలని అధికారులు ఆదేశించారు ఈరోజు వరకు 10,02,282 ఓటర్లకు గాను, 9 ,14,259 ఓటులను పరిశీలించడం జరిగిందని 91.2% ఇంటింటి సర్వే పూర్తి చేయడం జరిగిందని దీనిలో 2 0 0 1 వివిధ ప్రాంతాలకు మార్పులకు, 46 0 8 మంది ఓటర్లు చనిపోయినట్లుగా గుర్తించడం జరిగిందని, 15 39 జాబితాలో ఫోటోలు సరిగా లేకుండా(బ్లర్)ఉన్నవి, 827 ఓట్లు డబల్ ఓట్స్ గా గుర్తించడం జరిగిందని తెలిపారు. జాబితాలో ఫోటో అడ్రస్ వివరాలు క్రాస్ చెక్ చేసుకోవాలని, ఒకే కుటుంబానికి సంబంధించిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సలహాలు, సూచనలు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వీటిపై చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు ఈ సమావేశంలో జడ్పీసీఈఓ వివి అప్పారావు, డిపిఓ నారాయణరెడ్డి ,ఎలక్షన్ సూపర్నెంట్ శ్రీనివాసరాజు, డి సెక్షన్ సూపర్డెంట్ పద్మారావు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వరరావు ,బిజెపి పార్టీ నుండిఆబీద్, సిపిఎం పార్టీ నుండి కోటా గోపి, బిఆర్ఎస్ పార్టీ నుండి సత్యనారాయణ ,బీఎస్పీ పార్టీ నుండి స్టాలిన్ ,న్యుడెమోక్రసీ డేవిడ్ కుమార్, ప్రజావాణి పార్టీ నుండి లింగిరి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తసిక్తంగా 565 జాతీయ రహదారి

- ఒకరు మృతి.. పలువురికి గాయాలు



**నాగార్జునసాగర్ ,సెప్టెంబర్ 18 (మనం న్యూస్) :** నాగార్జునసాగర్ లోని దయ్యాల గండి వద్ద బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే స్థానిక సీఐ బీసన్న తెలిపిన వివరాల ప్రకారం మొదట ఒక లారీకి చిన్న ప్రమాదము జరగటంతో లారీ డ్రైవర్ ఆ లారీని పక్కకు ఆపి మాట్లాడుతూ ఉండగా అంతలోనే సాగర్ నుంచి తివేగంగా హైదరాబాద్ వైపు వెళుతున్న లారీ ఒక్కసారిగా హైదరాబాదు నుంచి సాగర్ వైపుకు నెమ్మదిగా వస్తున్న రెండు కార్లను బలంగా ఢీకొనడంతో ఒక కారులో ఉన్న మహిళ అక్కడికక్కడే మృతి చెందిందని మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని అన్నారు.మృతి చెందిన మహిళ జోగులాంబ గద్వాల జిల్లా, కెటి దొడ్డి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రావణి గా గుర్తించడం జరిగిందని, ఆమె స్వస్థలం పెబ్బేరు అని తెలిపారు.అయితే ఈమెకు ఇటీవలే నిశ్చితార్థం జరిగి, కొద్ది రోజులలో వివాహము జరగాల్సి ఉండగా తనకు కాబోయే భర్తతో కలసి నాగార్జునసాగర్ ను చూడటానికి వస్తుండగా ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో అనంత లోకాలకు వెళ్లిపోవడం చూపులను కంటతడి పెట్టించింది. ప్రమాదానికి గల కారణం అక్కడ ఆగి ఉన్న లారీనే అని అక్కడున్న ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరిని స్థానిక ఏరియా కమలా నెహ్రూ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ బీసన్న తెలిపారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



- విద్యార్థులు డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి
- హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 18 (మనం న్యూస్) :** విద్యార్థులు డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య అన్నారు.బుధవారం పట్టణంలోని విజయ విద్యా మందిర్ పాఠశాలలో సైబర్ నేరాలపైన,గంజాయి,డ్రగ్స్ మత్తుమందులపై పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ముత్తయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆధ్వర్యంలో సీఐ చరమందరాజు పర్యవేక్షణ లో సైబర్ నేరాలపై,గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని,ప్రతి గ్రామంలో, పాఠశాలలో,కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి,సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కాకుండా ఉండాలని బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు చెప్పవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కాకూడదని, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని,సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు,ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని, వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెటుకోవద్దని,మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలన్నారు.గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించకూడదని అని అన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు.అనంతరం పోలీసు కళబృందం వారు సాంస్కృతిక,పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమేష్,కానిస్టేబుల్ నాగరాజు, సత్యనారాయణ,హోంగార్డులు రవీందర్,సైదానాయక్, పాఠశాల హెడ్ సిస్టర్ కుసుమ,ఉపాధ్యాయులు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య,గోపయ్య,గురులింగం, కృష్ణాచారి,విద్యార్థులు,పాల్గొన్నారు.

## ఉండ్రుగొండ అభివృద్ధికి ప్రణాళిక

**సూర్యాపేట,సెప్టెంబర్ 18(మనం ప్రతినిధి) :** సూర్యాపేట జిల్లాలో ఎంతో చరిత్ర కలిగిన ఉండ్రుగొండ అభివృద్ధికి అందరి తోడ్పాటుతో ప్రణాళికలు సిద్ధం చేద్దామని కలెక్టర్ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా చేయవలసిన కార్యక్రమాలపై ముందస్తు సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఉండ్రుగొండ అభివృద్ధి కమిటీ, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 27 వ తారీఖున నిర్వహించే పర్యాటక దినోత్సవం ఈసారి ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద నిర్వహించుటకు అక్కడ చేయవలసిన ఏర్పాట్లపై కలెక్టర్ కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఉండ్రుగొండ ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ. రామయ్య మాట్లాడుతూ ఉండ్రుగొండ చారిత్రాత్మక ఆనవాళ్లు కలిగిన కొండలు,ప్రాచీన దేవాలయాల అభివృద్ధి చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ని డాక్టర్ కోరారు. అదేవిధంగా ఉండ్రుగొండ యొక్క చరిత్రను డాక్టర్ కలెక్టర్కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉండ్రుగొండ చరిత్రను విన్న తర్వాత దీని చరిత్రను పుట్టుపూర్వత్రాలను పర్యటనలకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేద్దామని, ముందుగా కొండ పైన ఉన్న పలు చారిత్రాత్మక ప్రదేశాలతో పాటు, ఆలయ పరిసర ప్రాంతాలలో అభివృద్ధికి తగు చర్యలు చేపట్టి ఈ ప్రాంతాన్ని ఆహ్లాద ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేద్దామని కలెక్టర్ తెలిపారు దీనిలో భాగంగా సెప్టెంబర్ 27 వ తారీఖున ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపు కొనుటకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ గిరి దుర్గ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ రామయ్య, సెక్రటరీ మహేశ్వరం రవిచంద్ర, సూర్యాపేట జిల్లా మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వి రామ్మూర్తి, మాజీ డీలర్ శ్రీరాములు, న్యాయ మూర్తి వెంకటేశ్వర్లు, లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్ ఇన్చార్జి పి కృష్ణమోహన్, దేవాలయ కమిటీ చైర్మన్ సకిలం కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు మతి భ్రమించింది

**మిర్యాలగూడ ,సెప్టెంబర్ 18 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మతి భ్రమించిందని... అందుకే ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నాడని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తీసివేసి గాంధీభవన్ కు పంపిస్తానంటూ కేటీఆర్ పిచ్చిగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తొమ్మిది స్థానాల్లో ఆ పార్టీ మూడో స్థానానికి పడిపోయిందన్నారు. ఏడు స్థానాల్లో డిపాజిట్ కోల్పోయారన్నారు. ప్రజలు చంప మీద కొట్టినట్లు బుద్ధి చెప్పినప్పటికీ వారిలో మార్పురాలేదని ఎద్దేవ చేశారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం సంపాదన మీదనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధారపడి పని చేశారన్నారు. జగదీష్ రెడ్డి వేల కోట్ల రూపాయలను అక్రమంగా సంపాదించుకున్నాడని ఆరోపించారు. కేసీఆర్ ను కలవాలంటే ఐదు సంవత్సరాలు పట్టేదన్నారు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎప్పుడైనా ఎవరైనా కలువచ్చన్నారు. మేము ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లు తెలిపారు. నల్గొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చివేతపై వివరణ అడగగా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు. ఉన్నత న్యాయస్థానమే తప్పుడు నిర్మాణమని పేర్కొందన్నారు. న్యాయస్థాన తీర్పును ప్రతి ఒక్కరు గౌరవించాలని సూచించారు. జమిలి ఎన్నికలపై జాతీయ నాయకులు నిర్ణయం తీసుకుంటారన్నారు. ఇప్పుడు ఏం మాట్లాడలేమన్నారు. మీడియా సమావేశంలో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మీరెడ్డి, జైవీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్, చిరుమర్రి కృష్ణయ్య, తమ్మడబోయిన అర్జున్, పొదిళ్ల శ్రీనివాస్, నూకల వేణుగోపాల్ రెడ్డి ఉన్నారు.



## హార్వెస్ట్‌లో విద్యార్థి నాయకుల ప్రమాణస్వీకారోత్సవం



ఖమ్మం, సెప్టెంబర్ 18(మనం న్యూస్): స్థానిక హార్వెస్ట్ పాఠశాలలో జరిగిన నమూనా ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్వెస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్యురాలు డాక్టర్ యలమంచలి నాగమణి, హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డిపాల్గొన్నారు. ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులను స్కూల్ పీపుల్ లీడర్ (ఎస్.పి.ఎల్) గా జి. సుభాష్ చంద్ర, హోమ్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీగా ఎ. లక్ష్మి నక్షత్ర, ఏ.ఎస్.పి.ఎల్ గా ఎ. విశ్వతేజ్ చే బుధవారంప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులుగా ఎన్నుకోబడిన అభ్యర్థులచే కూడా ప్రమాణ స్వీకారం చేయించారు. అసిస్టెంట్ హోమ్ సెక్రటరీగా బి. శశాంక్ యాదవ్, స్పోర్ట్స్ సెక్రటరీగా డి. వేదర్షా, అసిస్టెంట్ స్పోర్ట్స్ సెక్రటరీగా వి. రుత్విక్, కల్చరల్ సెక్రటరీగా ఎం.వి.ఎల్. శ్రీనిధి, అసిస్టెంట్ కల్చరల్ సెక్రటరీగా బి. శ్వేతా శ్రీ, లిటరరీ సెక్రటరీగా జి.సాకేత్ కుమార్, అసిస్టెంట్ లిటరరీ సెక్రటరీగా కె.పణి శ్రీకర్, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీగా పి.పూర్వీ, లింగ్వా ఫ్రాంకా సెక్రటరీగా వి. తేజస్విని, అసిస్టెంట్ లింగ్వా ఫ్రాంకా సెక్రటరీగా జె.ధరణి వర్మ, డిసిప్లేన్ సెక్రటరీగా సి. హెచ్. మహిత, అసిస్టెంట్ డిసిప్లిన్ సెక్రటరీలుగా విష్ణుతేజ, ఆర్. లక్ష్మి శర్వాణి, పి.సాయి భార్గవ్, కారుణ్యేశ్వర్ ప్రతాప్రెడ్డి, బి.సమన్వితలచే కూడా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ వై. నాగమణి మాట్లాడుతూ ఈనాటి విద్యార్థి నాయకులే రేపటి నాయకులని అన్నారు. నాయకుడు అంటే ఎలా ఉండాలి, నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి అనే విషయాన్ని గెలుపొందిన అభ్యర్థులకు తెలియజేశారు. భవిష్యత్తులో విద్యార్థులు ప్రొఫెషనల్ గానే కాక సేవారంగంలో కూడా పాల్గొని సమాజ అభ్యున్నతిలో పాలుపంచుకోవాలని కోరారు. కరస్పాండెంట్ పి. రవి మారుత్ మాట్లాడుతూ హక్కుల పట్ల, బాధ్యతల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అలాగే సామాజిక అంశాల పట్ల జాగరూకతతో ఉండాలని తెలియజేశారు. నియుక్తులైన వారికి ప్రిన్సిపల్ పార్వతి రెడ్డి అభినందనలు తెలిపారు. భావవ్యక్తీకరణ, వ్యక్తిగత క్రమశిక్షణ నిజాయితీ, సమయస్ఫూర్తి, ఇతరులతో కలుపుగోలుతనం గల వ్యక్తులు, నాయకులుగా ఉన్న సమాజం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్. ప్రిన్సిపల్ నాగేశ్వర రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలి



ఖమ్మం, సెప్టెంబర్ 18 (మనం బ్యూరో): గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లా డుతూ, గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికల నేపథ్యంలో, గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సం ఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి ప్రదర్శించినట్లు తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా లో గల అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21 లోపు సంబంధిత మండలాల ఎంపిడివోలకు లిఖితపూర్వకంగా సమర్పించాలని, సెప్టెంబర్ 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరుగు తుందని అన్నారు. గ్రామీణ ఓటరు జాబితాలో ఉన్న అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదుకు సెప్టెంబర్ 21 వరకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఒక కుటు ంబంలోని సభ్యులందరికి ఒకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు, సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిపివో ఆశాల త, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి బుర్ర ఉపేంద్ర, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధులు ఎన్. వీరబాబు, ఎస్. నవీన్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతి నిధి ఏ.గోపాల్ రావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, సీపీఐ పార్టీ ప్రతినిధి తాటి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎంఎల్) ఆవుల అశోక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల సహాయ స్ఫూర్తి ప్రశంసనీయం

ఖమ్మం, సెప్టెంబర్ 18(మనం బ్యూరో): చిన్నతనం నుంచి ఇతరులకు సహాయం చేయాలనే మంచి హృదయంతో ఖమ్మం వరద బాధితుల కోసం చిన్నారులు చూపించిన సహాయ స్ఫూర్తి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు. వరద బాధితుల సహాయార్థం జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు నా ఖమ్మం కోసం నేను అనే నినాదంతో కొణిజెర్లకు చెందిన సమతా సూపర్ జెమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు సేకరించిన 35 వేల రూపాయల విరాళాన్ని చెక్ రూపంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించిన విద్యార్థుల సహృదయాలను ప్రశంసించారు.వరద బాధితులకు మనం అందించే సహాయం డబ్బు, వస్తువు రూపంలో వారికి సహాయ పడటమే కాకుండా విపత్కర సమయంలో సమాజంలోని ప్రజలంతా కలిసి మనకు సహాయం చేస్తున్నారనే ఆత్మస్థైర్యం బాధితుల్లో పెరుగుతుందని, వరద బాధితుల సహాయార్థంపై స్కూల్ విద్యార్థులు ఆలోచించడం మంచి విషయమని కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. చిన్నతనం నుంచే సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ, పిల్లలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను అభినందించారు. ఇతరులకు సహాయం చేయాలనే ఉద్దేశం చిన్నప్పటి నుంచే పిల్లలలో మనం నాటాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొణతం ఉమాశంకర్, ఉపాధ్యాయులు కంచేటి స్రవంతి, నంజాల సాయి, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వరదలను ఎదుర్కొనేందుకు పకడ్బందీగా సన్నద్ధం కావాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 1077ను శాశ్వత టోల్ ఫ్రీ నెంబర్‌గా ఏర్పాటు
- విపత్కర సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు సైరెన్ ఏర్పాటు
- సాధారణ పౌరులకు డిజాస్టర్ మేనేజ్మెంట్‌పై శిక్షణ అందించి వాలంటీర్లను సిద్ధం చేయాలి
- కరుణగిరి సెయింట్ జోసఫ్ మేజర్ సెమినార్ చర్చ్ హాల్‌లో యాజమాన్యంతో చర్చించిన కలెక్టర్



ఖమ్మం, సెప్టెంబరు 18(మనం బ్యూరో): భవిష్యత్తులో వచ్చే భారీ వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మనమంతా పకడ్బందీగా సన్నద్ధం కావాలని, వరదల సమయంలో పాటించాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోసీజర్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారంజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం నగరంలోని మున్నేరు నది వరద ప్రభావిత ప్రాంతమైన కరుణగిరిలో పర్యటించి సెయింట్ జోసఫ్ మేజర్ సెమినార్ చర్చ్ హాల్ లో చర్చ్ క్రిస్టియన్ సంబంధిత యాజమాన్యం, అధికారులతో కలిసి ఇటీవల వచ్చిన వరద వల్ల కలిగిన నష్టాలు, భవిష్యత్తులో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చించారు. కరుణామయ అనాథ ఆశ్రమం,అంధుల, మూగవారికి సంబంధించిన జ్యోతి నివాస్ స్కూల్ ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు ఉన్న పరిస్థితి, నీరు ఏ స్థాయి వరకు వచ్చింది, ప్రాణ సంరక్షణకు తీసుకున్న చర్యలు, గతంలో ఈ స్థాయి వరదలు ఎప్పుడైనా వచ్చాయా, భవిష్యత్తులోవచ్చే వరదల వల్ల కలిగే నష్టాల నివారణ, వరదల సన్నద్ధతకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గంటల వ్యవధిలో కుంభవృష్టి వర్షం పడటం, పరివాహక ప్రాంతాల్లోఉన్న చెరువులు, ప్రాజెక్టులు అప్పటికే నిండుకుండలా తయారు కావడం, పై నుంచి పెద్ద ఎత్తున వరద రావడం, లకారం చెరువు నిండి ప్రవహించడం మొదలగు కారణాల వల్ల మున్నేరు నదికి గతంలో ఎన్నడూ లేనంతగా భారీగా వరదలు వచ్చాయని, దాదాపు 40 అడుగుల మేర నీటి ప్రవాహం ఉందని, మొదటి అంతస్థు వరకు నీళ్ళు వచ్చాయని తెలిపారు. ఖమ్మం నగరంలో వచ్చిన భారీ వరదల నేపథ్యంలో అందుబాటులో ఉన్న బృందాలు, సిబ్బందితో ప్రజల ప్రాణాలు రక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని, వరద సహాయక చర్యలను సైతం వీలైనంత మేర సమర్థవంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో సైతం ఇటువంటి వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో వరదలు వచ్చినప్పుడు పాటించాల్సిన పద్ధతులపై స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోసీజర్ రూపొందించుకొని దానిని కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. కరుణామయ ప్రాంతం పరిసరాలలో వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు సైరెన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. వరదలు వస్తే ఎత్తైన ప్రాంతాలు ఏవి, ఏ భవనంలోకి వెళ్ళాలి, ఇక్కడ ఉన్న అంధుల పాఠశాల విద్యార్థుల తరలింపు బాధ్యత ఎవరు తీసుకోవాలి మొదలగు అంశాలకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలని కలెక్టర్ తెలిపారు. వరదలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వరదలు వంటి విపత్కర సమయంలో వినియోగించేందుకు వీలుగా శాశ్వతంగా 1077 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆసక్తిగల సాధారణ పౌరులను ఎంపిక చేసుకుని విపత్కర సమయంలో ప్రజల ప్రాణాలు రక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవసరమైన శిక్షణ అందజేసి వాలంటీర్లను సిద్ధం చేసేందుకు గల అవకాశాలను పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. వరదల సమయంలో ప్రజలను రక్షించేందుకు వీలుగా అవసరమైన సామాగ్రి, ఇతర బృందాలను ప్రభుత్వం తరపున సన్నద్ధం చేసుకుంటున్నామని అన్నారు. ఖమ్మం నగర వ్యాప్తంగా ఉన్న కాల్వలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా కొంత మేర వరద ప్రభావం తగ్గే అవకాశం ఉంటుందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు త్వరగా కోలుకునే దిశగా అవసరమైన అన్ని రకాల సహాయ చర్యలను ప్రభుత్వం చేపట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు. వరదల వల్ల విద్యా సర్టిఫికెట్లు కోల్పోయిన వారికి సంబంధించిన సర్టిఫికెట్లు త్వరగా అందించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం అందించే స్వశక్తి రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు, ముద్రా రుణాలు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన రుణాలు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అందజేసి ఆర్థికంగా స్థిరపడేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ వరద ప్రభావిత ప్రాంతాలైన కరుణామయ అనాథ ఆశ్రమం, జ్యోతి నివాస్ స్కూల్ ను పరిశీలించారు. వరదలు వచ్చినప్పుడు ఆశ్రమంలో పిల్లలను ఎలా తరలించారు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, చర్చి రెక్టార్ జయరాజు, ఫైనాన్సు సుధాకర్, సోషల్ సర్వీస్ ప్రతినిధి సురేష్, కార్యదర్శి విజయ్ రీసెర్చర్ చార్లెస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి, అక్రమాలకు సింగరేణిలో స్థానం లేదు

- అవినీతిపై సమాచారం ఇస్తే 10 వేల నజరానా
- అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి
- అన్‌ఫిట్ చేయిస్తామని అక్రమాలకు పాల్పడే వారి ఆటలు సాగనివ్వం
- నాణ్యత పాటించని అధికారులు, కాంట్రాక్టర్లు, ఏజెన్సీలపై కూడా కఠిన చర్యలు
- విజిలెన్స్ విభాగంపై సమీక్షలో సంస్థ సీఎండీ ఎన్ బలరాం స్పష్టీకరణ



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబరు 18 (మనం ప్రతినిధి): సింగరేణి సంస్థ పూర్తి పారదర్శకంగా, అవినీతి రహితంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది అక్రమార్కులు అమాయకులైన కార్మికుల్ని మోసం చేస్తున్నారని తెలుస్తోందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంస్థ సీఎండీ ఎన్. బల రాం హెచ్చరించారు. ఇప్పటికే మెడికల్ బోర్డు పేరిట అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, నేర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించడం జరిగిందన్నారు.అవినీతిపరుల ఆచూకీ ఇస్తే 10 వేలు నజరాన...ఇటీవల మెడికల్ బోర్డు ప్రక్రియలో దళారులపై సీఐడీ నివేదిక ఇచ్చిన తర్వాత, దీని ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మెడికల్ బోర్డు సహా కంపెనీకి నష్టం కలిగించే పనులు చేస్తున్న ఉద్యోగులు, ఇతరుల సమాచారాన్ని కంపెనీ విజిలెన్స్ విభాగానికి 9491144104 నెంబరులో లేదా విజివిఎస్సీసీఎల్ మైన్స్ డాట్ కాం మెయిల్కు ఆధారాలతో పంపించాలని సూచించారు. అక్రమార్కులపై కచ్చితమైన సమాచారాన్ని ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడంతోపాటు వారికి రూ.10 వేల ప్రోత్సాహక బహుమతిని కూడా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి బుధవారం విజిలెన్స్ శాఖ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు స్థానం లేదని, అక్రమార్కులపై విజిలెన్స్ శాఖ గట్టి నిఘాను ఉంచాలని, కార్మికులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవినీతిని అరికట్టడంలో సహకరించాలన్నారు. అవినీతితో ఉద్యోగం పొందినట్లు రుజువైతే తొలగిస్తాం....కారుణ్య ఉద్యోగ నియామక ప్రక్రియలో సింగరేణి ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు తేలితే వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని, ఇతరులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందజేసి అన్ ఫిట్ అవుతున్న వారికి కంపెనీ ద్వారా లభించే టర్మినల్ బెనిఫిట్స్ను నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనారోగ్య కారణాలతో బాధపడే వారి కోసమే కారుణ్య నియామక ప్రక్రియ ను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.సింగరేణిలో ఏటా కోట్ల రూపాయల విలువైన కాంట్రాక్టు పనులు జరుగుతున్నాయి, వీటి నాణ్యతపైన కూడా విజిలెన్స్ నిఘాను పెటాలని సీఎండీ ఆదేశించారు. కాంట్రాక్టు పనుల్లో నాణ్యత పాటించని పక్షంలో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. పకడ్బందీగా ఎక్స్ టర్నల్ పరీక్షల నిర్వహణ.. ఫలితాల విడుదల...సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత ఉద్యోగ నియామక పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించిందని సీఎండీ ఎన్.బలరాం తెలిపారు. ఇందులో 272 ఎక్స్ టర్నల్ పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ లిస్టును కూడా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే మిగిలిన 327 పోస్టుల ఫలితాలను విడుదల చేయనున్నట్లు చెప్పారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు...ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆస్తులు, క్వార్టర్లను పరిరక్షించడం అందరి బాధ్యత అని సీఎండీ ఎన్.బలరాం చెప్పారు. దీన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి కృషి చేయాలన్నారు. సింగరేణి ఆస్తులు, క్వార్టర్ల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి జీఎం(విజిలెన్స్) ప్రసాదరావు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

## ఆటో వర్కర్స్ యూనియన్ మహాసభల పోస్టరావిష్కరణ



ఖమ్మం, సెప్టెంబర్ 18(మనం న్యూస్): ఏఐటియుసి అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మూడవ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి నాయకులు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కార్మికులకు పిలుపునిచ్చారు. గిరిప్రసాద్ భవన్లో బుధవారం మూడవ రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్లను ఏఐటియుసి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ 1950లోనే ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న మోటార్ ఆటో కార్మికుల కోసం ఏఐటియుసి ఆధ్వర్యంలో సంఘాన్ని పెట్టి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం ఏఐటియుసి నిరంతరం పోరాడుతుందని ప్రసాద్ -తెలిపారు. రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు రవాణా కార్మికుల సమస్యలు పరిష్కారం జరగడం కోసం ప్రత్యేక కార్యాచరణ పోరాట కార్యక్రమాన్ని నిర్వహించుకునేందుకు ఈ నెల 21, 22 తేదీలలో కొత్తగూడెంలో రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నట్లు ప్రసాద్ తెలిపారు. ఈ మహాసభలలో మోటార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పరిష్కార ఎజెండాను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ. తోట రామాంజనేయులు, కార్యనిర్వహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జాకీరుద్దీన్, పేరబోయిన మోహన్రావు, నాయకులు రావుల శ్రీనివాస్, శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

ఖమ్మం, సెప్టెంబర్ 18(మనం న్యూస్): ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఆర్. కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ. 7,99,895/- భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కును అదేవిధంగా సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ మరణించిన కానిస్టేబుల్ టి.బాబు కుటుంబ సభ్యులకు రూ.7,54,301/ భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# సివిల్ సప్లై హమాలి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి




- ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు డిమాండ్

ఖమ్మం, సెప్టెంబర్ 18(మనం న్యూస్): పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా సివిల్ సప్లై లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు వేతనాలు పెంచాలని ఎగమతులు దిగుమతులకు క్వింటాకు 35 రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సివిల్ సప్లై అధికారులు తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు బుధవారం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా హమాలీల కార్మికుల బతుకులు మారడం లేదనీ ఆవేదన వ్యక్తంచేశారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏడు సివిల్ సప్లై పాయింట్లు ఉన్నాయని జిల్లా వ్యాప్తంగా 21 మండలాల్లో 729 రేషన్ షాపులు సుమారు 300 పైగా హాస్టల్ కు ఆహార ఉత్పత్తులను 180 మంది సివిల్ సప్లై లో పనిచేస్తున్న రెగ్యులర్ కార్మికులు ఉన్నారని అన్నారు. హమాలి కార్మికుల వేతన ఒప్పందం 2024 జనవరి నెలలో ముగిసిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు వేతన ఒప్పందాల గురించి అధికారులు స్పందించడం లేదని వారు ఆరోపించారు. వీరిలో 30 మంది కార్మికులకు పీఎఫ్, 180 మందికి ఈఎస్ఐ సౌకర్యం లేదని వారికి అనారోగ్యం పాలైతే ప్రైవేట్ హాస్పిటల్ చుట్టూ తిరగాల్సి వస్తున్నది ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలో ఉన్న సివిల్ సప్లై పాయింట్లకు శాశ్వత గోడౌన్లు లేవని కార్మికులకు విశ్రాంతి గదులు లేకపోవటం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా కార్మికులు పనిచేస్తున్న క్రమంలో పదిమంది మృతి చెందారని వారికి రావలసిన ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడం వల్ల వారి కుటుంబాలు అనేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఏఎంసి మార్కెట్తో అనుసంధానంతో ఉండటం వల్ల ఎగుమతులు దిగుమతులకు ఇబ్బందులు ఎదురవుతాయని, ఏఎంసి మార్కెట్ కార్మికులకు సివిల్ సప్లై కార్మికుల మధ్య ఎగుమతులు దిగుమతులు దగ్గర వివాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఈ కార్మికులకు పిఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారని, అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొన్ని సంవత్సరాల నుండి ఇన్సూరెన్స్ పిఎఫ్ ప్రభుత్వాలు చెల్లించడం లేదని అన్నారు. సివిల్ సప్లై అధికారులతో జరగబోయే చర్చలలో హమాలీ కార్మికులకు, కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ,ఇన్సూరెన్స్, సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 వేల మంది సివిల్ సప్లై పాయింట్లలో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. బరువులు మోసే అనారోగ్యం పాలై చివరి దశలో రిటైర్మెంట్ అయిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం లేకపోవడం భద్రత కూడిన కనీస వేతన చట్టం అమలు కాకపోవటం వల్ల కార్మికులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కే పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్, హమాలి బ్రాంచ్ కమిటీ నాయకులు రామరాజు, భానోత్ రవి, నాగరాజు రఘు తదితరులు పాల్గొన్నారు.

# ధరలను నియంత్రించండి

- మహిళా సమాఖ్య డిమాండ్




ఖమ్మం, సెప్టెంబర్ 18(మనం న్యూస్): పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి -ఏపూరి లతాదేవి డిమాండ్ చేశారు. మహిళా సమాఖ్య సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో లతాదేవి మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పేద, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. ప్రజల ఆదాయాలు కోల్పోయి ప్రకృతి వైపరీత్యాలతో సతమతమవుతుంటే పాలకులు మాత్రం ఇవేమి పట్టించుకోకుండా ఇష్టాను సారంగా ధరలను పెంచి ఇబ్బందులు పెడుతున్నారని -లతాదేవి తెలిపారు. మోడీ ప్రభుత్వం వంట నూనెల ధరలను పెంచడం అమానుషమని దీనిని మహిళా సమాఖ్య తీవ్రంగా -వ్యతిరేకిస్తుందని ఆమె తెలిపారు. ధరలను నియంత్రించని పక్షంలో ఆందో ళన చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్యనాయ కులు తాటి నిర్మల, సిహెచ్ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ విమోచనానికి అద్దం పట్టేలా ఫోటో ఎగ్జిబిషన్

- ఛాయచిత్ర ప్రదర్శనను ప్రారంభించిన కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్
- శుక్రవారం వరకూ కొనసాగనున్న ఎగ్జిబిషన్

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18, (మనం న్యూస్ ):**హైదరాబాద్ విమోచన ఉదంతాలకు అద్దంపట్టేలా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క ఫోటో ఎగ్జిబిషన్ ఉందని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలో టీఎన్జీఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఈ ఫోటో ఎగ్జిబిషన్కు ముఖ్య అతిథిగా విచ్చేసిన బండి సంజయ్ హైదరాబాద్ విమోచన కోసం పోరాటం చేసిన యోధులు, అప్పటి సంఘటనలతో కూడిన ఫోటోలను తిలకించి సిగ్నేచర్ బోర్డు పై బండి సంజయ్ కుమార్ సంతకం చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ను ప్రారంభించారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు , ఫీల్ పబ్లిసి టీ



ఆఫీసర్ శ్రీధర్ సూరునేని మాట్లాడుతూ, హైదరాబాద్ విమోచనం దినం పురస్కరించుకొని కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ యొక్క సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ తరపున ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. టీఎన్జీఎస్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం వరకూ కొనసాగనున్న ఎగ్జిబిషన్ లో పొందుపర్చిన ఆసక్తికర ఫోటోలను వీక్షించాలని కోరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ విమోచన దినోత్సవ సందర్భంగా చోటుచేసుకున్న వాస్తవ విషయాలను అందరికి తెలిసేలా ఈ ఎగ్జిబిషన్ పొందుపర్చారని వివరి ంచారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర ప్రతి గ్రామానికి ఉంది అన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా మన ప్రాంతా నికి స్వతంత్రం రాలేదు. 1948 సెప్టెంబర్ 17 నాడు మనకు స్వతంత్రం వచ్చింది అన్నారు. సర్దార్ పటేల్ కారణంగా హైదరాబాద్ సంస్థానం దేశం లో విలీనం అయిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం, సర్టిఫికేట్ల పంపిణీని ముఖ్య అతిథి చేతుల మీదుగా ఫీల్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ అందజేశారు. అనంతరం అందరితో స్వచ్ఛభరత్ ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమం లొ భాగంగా ఫంక్షన్ హాల్ ముందు పరిసరాలను శుభ్రంగా చీపురుతో ఉడ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు శ్రీధర్ సూరునేని, నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి వెంకట రాంబాబు, టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు అబ్దుల్ ఖాద్రీని అరెస్ట్ చేయాలి

- కలెక్టరుకు ఏబివిపి నాయకుల ఫిర్యాదు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (మనం ప్రతినిధి) :** విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో పరారీలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు అబ్దుల్ ఖాద్రీని వెంటనే అరెస్ట్ చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టరు అరుణశ్రీకి బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపి విభాగ్ కన్వీనర్ కోడి అజయ్ మాట్లాడుతూ, కాల్వశ్రీ రాంపూర్ మండలంలోని తారుపల్లి ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న అబ్దుల్ ఖాద్రి, సదానందం ఇద్దరు ఉపాధ్యాయులు విద్యార్థినీల పట్ల జరిపిన చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులే ఇలా ప్రవర్తించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పూనరరవృత్తం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, నగర కార్యదర్శి అజయ్, నాయకులు అరవింద్, సాయి తేజ, సందీప్ తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 18(మనం ప్రతినిధి) :** సెప్టెంబర్-15న కరీంనగర్ లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే కాంపిటీషన్ పోటీలలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన స్మార్ట్ కిడ్స్ పిల్లలు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో స్మార్ట్ కిడ్స్ గోల్డ్ మెడల్ ను మణిమాత్, ఆర్యన్ ,అద్విక , సిల్వర్ మెడల్ ను హర్షవర్ధన్, యశ్వంత్, ప్రణవ్ చంద్ర, శ్రీహాన్ , కాంస్య పతకాన్ని అభిరామ్ సాధించారు. వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం సర్టిఫికెట్లు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ లక్ష్మి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్ హనుమంతరావుని కలిసిన బీసీ సంఘం నాయకులు

**మునుగోడు, సెప్టెంబర్ 18 (మనం న్యూస్) :** మండలంలోని కిష్టపురం పలివెల గ్రామానికి చెందిన బీసీ సంఘం నాయకులు బుధవారం రోజున గాంధీభవన్లో మాజీ రాజ్యసభ సభ్యుడు పీహెచ్ హనుమంతరావునీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ, గట్టుప్పల్ మండల నాయకులు కట్ట లింగస్వామి, హైకోర్టు సీనియర్ న్యాయవాది ఏశాల శ్రవణ్ కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

# గ్రామీణ ఓటర్ జాబితా రూపకల్పనలో సహకరించాలి

- సెప్టెంబర్ 21 లోపు ఓటర్ జాబితాపై అభ్యంతరాలను ఎంపీడీఓలకు అందజేయాలి
- సెప్టెంబర్ 28న గ్రామాలలో వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రచురణ
- ఒక కుటుంబంలోని సభ్యులందరి ఓట్లు ఒకే వార్డు పరిధిలోకి వచ్చేలా కార్యాచరణ
- గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పన పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, సెప్టెంబర్ 18(మనం ప్రతినిధి) :** గ్రామీణ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటరు జాబితా రూపకల్పనపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. బుధవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పన పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో గల అభ్యంతరాలు, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21 లోపు సంబంధిత మండలాల ఎంపీడీఓలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలని, సెప్టెంబర్ 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 19న మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్రామీణ ఓటర్ జాబితా పై సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ఓటరు జాబితాలో ఉన్న అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదుకు సెప్టెంబర్ 21 వరకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఒక కుటుంబంలోని సభ్యులందరికీ ఒకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ రూపొందించామని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ఓటరు జాబితా పకడ్బందీగా తయారు చేసేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటర్ జాబితా రూపకల్పన పై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర భూచయ్య, సిపిఐ పార్టీ ప్రతినిధి టి. సదానందం, తెదేపా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎ.తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి శశి భూషణ్, భారాసా పార్టీ ప్రతినిధి ఉప్పు రాజ్ కుమార్, భాజాపా పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ పి.సంపత్ రావు, సిపిఎం పార్టీ ప్రతినిధి ముత్యం రావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధులు శారద రాజ నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ రామగుండం ఇన్చార్జి ఆశ్ పాషా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి



- సింగరేణి చైర్మెన్ అండ్ మేనజింగ్ డైరెక్టర్ బలరాం
- పకడ్బందీగా ఎక్స్టర్నల్ పరీక్షల నిర్వహణ.. ఫలితాల విడుదల
- సింగరేణి ఆస్తుల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు

**మంచిర్యాల, సెప్టెంబర్ 18 (మనం న్యూస్) :**సింగరేణిలో అవినీతి, అక్రమాలకు స్థానం లేదని , అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని సింగరేణి చైర్మెన్ అండ్ మేనజింగ్ డైరెక్టర్ బలరాం పిలుపునిచారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి బుధవారం విజిలెన్స్ శాఖ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు స్థానం లేదని, అక్రమార్కులపై విజిలెన్స్ శాఖ గట్టి నిఘాను ఉంచాలని, కార్మికులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవినీతిని అరికట్టడంలో సహకరించాలన్నారు. సింగరేణి సంస్థ పూర్తి పారదర్శకంగా, అవినీతి రహితంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది అక్రమార్కులు అమాయకులైన కార్మికుల్ని మోసం చేస్తున్నారని తెలుస్తోందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంస్థ హెచ్చరించారు. ఇప్పటికే మెడికల్ బోర్డు పేరిట అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, నేర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించడం జరిగిందని, ఇటీవల మెడికల్ బోర్డు ప్రక్రియలో దళారులపై సీఐడీ నివేదిక ఇచ్చిన తర్వాత, దీని ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మెడికల్ బోర్డు సహా కంపెనీకి నష్టం కలిగించే పనులు చేస్తున్న ఉద్యోగులు, ఇతరుల సమాచారాన్ని కంపెనీ విజిలెన్స్ విభాగానికి 949114 41 04 నెంబరులో ఆధారాలతో పంపించాలని సూచించారు. అక్రమార్కులపై కచ్చితమైన సమాచారాన్ని ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడంతోపాటు వారికి 10 వేల ప్రోత్సాహక బహుమతిని ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కారుణ్య ఉద్యోగ నియామక ప్రక్రియలో సింగరేణి ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు తేలితే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని, ఇతరులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందజేసి అన్ ఫిట్ అవుతున్న వారికి కంపెనీ ద్వారా లభించే టర్మినల్ బెనిఫిట్స్ను నిలిపివేయడం జరుగుతుందన్నారు. అనారోగ్య కారణాలతో బాధపడే వారి కోసమే కారుణ్య నియామక ప్రక్రియ ను అమలు చేస్తున్నట్లు తెలిపారు . సింగరేణిలో ఏటా కోట్ల రూపాయల విలువైన కాంట్రాక్టు పనులు జరుగుతున్నాయని , వీటి నాణ్యత పైన కూడా విజిలెన్స్ నిఘాను పెట్టాలని ,కాంట్రాక్టు పనుల్లో నాణ్యత పాటించని పక్షంలో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత ఉద్యోగ నియామక పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించిందని సీఎండీ తెలిపారు. ఇందులో 272 ఎక్స్టర్నల్ పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ లిస్టును కూడా విడుదల చేయడం జరిగిందని , త్వరలోనే మిగిలిన 327 పోస్టుల ఫలితాలను విడుదల చేస్తామన్నారు.

### సింగరేణి ఆస్తుల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు..

ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆస్తులు, క్వార్టర్లను పరిరక్షించడం అందరి బాధ్యత అని, దీన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి కృషి చేయాలని, సింగరేణి ఆస్తులు, క్వార్టర్ల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి జీఎం(విజిలెన్స్) ప్రసాదరావు, విజిలెన్స్ అధికా రులు పాల్గొన్నారు.

# గంజాయి, మాదక ద్రవ్యాలపై చర్యలు తీసుకోవాలి

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (మనం న్యూస్) :** గంజాయి, మాదక ద్రవ్యాల పై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వర్చ్యువల్ గా నార్కో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి అని,మిషన్ పరివర్తన్లో భాగంగా గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్లు నిర్వహించాలి అని అన్నారు. బాయ్స్ హాస్టళ్ల పై ప్రత్యేక ద్రుష్టి సారించాలని అన్నారు గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతోపాటు కళాశాలల్లో పాఠశాల లలో పరివార్తనా తీసుకొని వచ్చేందుకు కార్యక్రమాలు సమర్థవంతంగా చేపట్టాలని, మత్తు పదార్థాల బారిన పడటం వల్ల యువత బంగారు భవిష్యత్ నాశనమవుతుందన్నారు.జిల్లాలో డ్రగ్స్ నిర్మూల కోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి స్కూల్ కాలేజీలలో మత్తు పదార్థాల



నిర్మూలన కు కమిటీలను ఏర్పాటు చేసి,విద్యార్థులు కు అన్ని రకాల మాదక ద్రావ్యల దూరంగా ఉండాలని, వాటిపై అందరికీ అవగాహన కల్పించాలని అన్న రు , జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు వాలంటీర్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేయాలని కలెక్టర సూచించారు. నిర్వహించాలని అన్నారు.కాన్సియస్ క్లబ్ లు సమర్థవంతంగా పని చేసే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలి అని, గతంలో గంజాయి కేసు లో పట్టుబడ్డ వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలి అని అన్నారు ఈ సమావేశం డి ఎఫ్ ఓ బాలమణి డి ఆర్ ఓ పవన్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## మైత్రి స్పేస్ బుద్ధ ఫేస్ అవార్డు తీసుకున్న గద్దె నరహరి

**కోరుట్ల,సెప్టెంబర్ 18 (మనం న్యూస్):** క్రమశిక్షణ అంకితభావం సామాజిక సేవా లాంటి పలు సేవ కార్యక్రమాలలో పాల్గొని అందరిచే మన్న నలు అందుకున్న మెట్పల్లి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన విశ్వకర్మ శ్రీ గద్దె నరహరి చేసిన



సేవలకు మైత్రి స్పేస్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ బుద్ధ ఆఫీస్ అవార్డును అందించి సత్కరించారు. హైద రాబాదులో మైత్రి స్పేస్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ బుద్ధ ఆఫీస్ అవార్డుల కార్య క్రమంలో కోరుట్ల నియోజకవర్గానికి చెందిన శ్రీ గద్దే నరహరి ఈ అవార్డు అందుకోవడం పట్ల జగి త్యాల, కోరుట్ల, మెట్పల్లి ప్రాంతంలోని ఆయన సన్నిహితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముున్ముందు శ్రీగద్దే నరహరి ఆయురారోగ్యా లతో మరెన్నో విజయాలు సాధించి సామాజిక సేవా రంగంలో తనదైన ముద్ర వేసుకో వాలని ఆకాంక్షించారు.

## రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన పరికరాలు సిద్ధం

- కంటి శస్త్ర చికిత్స సేవా విభాగాన్ని త్వరితగతిన ప్రారంభించాలి
- డెంటల్ ఫీలింగ్ సేవలు ప్రారంభించడం ప్రశంసనీయం
- జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, సెప్టెంబర్ 18(మనం ప్రతినిధి) :** జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్ 4 లక్షల వ్యయంతో నూతనంగా కొనుగోలు చేసిన వైద్య పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ పరికరాలను వినియోగించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో నూతనంగా నిర్మాణం అవుతున్న కంటి శస్త్ర చికిత్స విభాగాన్ని కలెక్టర్ పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేసి కంటే శస్త్ర చికిత్స విభాగాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కంటి చికిత్స విభాగంలో కలెక్టర్ 7 లక్షల రూపాయలు ఖర్చు చేసి అవసరమైన పరికరాల కొనుగోలు చేశారు.జిల్లా ఆస్పత్రిలోని డెంటల్ ఓపి పరిశీలించిన కలెక్టర్ డెంటల్ విభాగంలో 2 లక్షలతో కొనుగోలు చేసిన పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. డెంటల్ ఫీలింగ్ సేవలు ప్రారంభించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ వైద్యులను ప్రశంసించారు. ఆస్పత్రి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చిత్తశుద్ధితో పని చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు డెంటల్ కంటి శస్త్ర చికిత్స డాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కార్మికునికి నష్ట పరిహారం 10 లక్షలు ఇవ్వాలి

- కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి
- సంబంధిత అధికారిని విధుల నుండి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులుసి పెల్లి రవీందర్



**పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (మనం ప్రతినిధి) :** రామగిరి మండలంలోని వెంకట్రావు పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికుడు ఈనెల 14న నల్లూరి కళ్యాణ్ ఎస్ ప్రసాద్ గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుడు విధులు నిర్వహిస్తున్న సమయంలో తేలు కుట్టి మరణించిన. ఆ కార్మికుని కుటుంబాన్ని ఆదుకొని నష్టపరిహారం లక్ష రూపాయలు ఇవ్వాలని సిఐటియు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి సిపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. కార్మికుడిని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సంబంధిత అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిపిఒ పెద్దపల్లి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీపెల్లి రవీందర్ మాట్లాడుతూవిధి నిర్వహణలో మరణించిన కార్మికునికి నష్టపరిహారం 10 లక్షలు ఇప్పించాలని అలాగే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పారిశుద్ధ కార్మికులకు గ్లౌజులు షూలు ఇవ్వకుండా పని చేపించి కార్మికుని మరణానికి కారణమైన గ్రామ పంచాయతీ కార్యదర్శి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్మికుడు మరణించి ఐదు రోజులు గడిచిన వారి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లకుండా మరణించ కుటుంబానికి దహన సంస్కారాలకు డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కార్యదర్శిని విధుల నుంచి తొలగించి చట్టపర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కల్లెపల్లి అశోక్,మొదుంపల్లి శ్రావణ్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ..

**వీణవంక, సెప్టెంబర్18(మనంన్యూస్):**మండలంలోని బొంతుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మహంకాళి కుమార్ తండ్రి మహంకాళి మొండయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.బుధవారం యుప్ టీవి అధినేత పా డి ఉదయ్నందన్రెడ్డి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి, తన ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మనం
Follow :
@Manamnews



# పేలిన బస్సు టైర్








- ముగ్గురికి తీవ్ర గాయాలు
- ప్రమాదంపై మంత్రి పొన్నం ఆరా

**హుస్నాబాద్, సెప్టెంబర్ 18 (మనం న్యూస్):** ఆర్టీసీ బస్సు టైర్ పేలి పలువురికి గాయాలైన సంఘటన పట్టణ కేంద్రంలోని నాగారం రోడ్డులో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లకెళితే హుస్నా బాద్ డిపోకు చెందిన టిఎస్02యూ.ఏ.2602 నెంబర్ గల బస్సు హుస్నాబాద్ నుండి కరీంనగర్ వెళుతున్న క్రమంలో పట్టణ కేంద్రంలోని నాగారం రోడ్డులో గల హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంకు ఎదురుగా టైర్ పేలడం తో ప్రయాణీకులు భయ భ్రాంతులకు గురి అయ్యారు. పెద్దపల్లి జిల్లా సబితం గ్రామానికి చెందిన కళ్యాణి, ప్రవళిక, అక్కన్నపేట మండలం కుందన వానిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మబ్బుకుంట తండాకు చెందిన శశిప్రియతో పాటు ముగ్గురు మహిళల కాళ్లకు గాయాలై రక్తస్రావం అయ్యింది. పెద్దపల్లి సబితం గ్రామానికి చెందిన మహిళా ప్రయాణీకులకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108కి సమా చారం అందించారు. అంబులెన్స్‌లో హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు.

### ప్రమాదం పై మంత్రి పొన్నం ఆరా..

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో టైర్ పేలి ప్రమాదం చోటు చేసుకున్న ఘటన పై ఆర్టీసీ అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఫోన్ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన ప్రయాణీకులకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు.

## మత్తు పదార్థాలకు బానిస కావొద్దు




- బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
- హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేశ్

**హుస్నాబాద్,సెప్టెంబర్ 18(మనం న్యూస్):** యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని హుస్నాబాద్ ఎస్.ఐ.తోట మహేశ్ సూచించారు. పట్టణ కేంద్రంలోని సి.వి.రామన్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఐ.తోట మహేశ్ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందన్నారు. ఈ ప్రమాదం బారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షణికానందం కోసం మత్తు పదార్థాలు సేవించడం వల్ల మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం కలగానే మిగిలిపోతుందన్నారు. కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతుందన్నారు. ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత చదువులు చదివిపించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎంతో మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించాలని, మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. మత్తు పదార్థాల పై ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100, లేదంటే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, అధ్యాపకులు, పోలీసులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులున్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ

**మహా ముత్తారం, సెప్టెంబర్ 18 (మనం న్యూస్) :** రోగులకు మెరుగైన వైద్య సేవ లు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. బుధవారం మహా ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజు వాల్టెటి, డ్రగ్ స్టోర్, వాక్సిన్లు భద్రపరచు గది, ఫ్రిజ్, రక్త పరీక్షలు నిర్వహించు గదిని, ఓపి రిజిస్టర్ పరిశీలించారు. డెంగీ వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎలాంటి వ్యాధులతో బాధపడే వారు వైద్య సేవలకు వస్తున్నారని వైద్యులను అడిగి తెలు సుకున్నారు. ఇప్పటి వరకు ఎన్ని డెంగీ కేసులు నమోదు అయ్యాయని వైద్యులను అడుగ గా ఒకటి వచ్చినట్లు తెలిపారు.జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న వ్యాధి గ్రస్థులతో మాట్లాడి సమస్యలు, వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు.వైరల్ జ్వరాలతో వైద్య సేవ లకు వస్తున్న వారి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలకు ఆసుపత్రికి వచ్చే ప్రజలను మన అతిథులుగా భావించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమ య పాలన పాటిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. డెంగీ, మలేరి యా, చికెన్ గున్యా వంటి విష జ్వరాల బారిన పడిన రోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాల ని, వ్యాధులు ప్రబలిన ప్రాంతాలలో జ్వర సర్వే నిర్వహించాలని తెలిపారు. పాము, కుక్క కాటు తదితర వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్యులు సుధీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పకడ్బందీగా చేపట్టాలి



- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ
- పోషక లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి..
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్
- అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై సమీక్ష

**ఖమ్మం, సెప్టెంబర్ 18(మనం బ్యూరో):** అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంక్షేమ శాఖ అధికారులతో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, మహిళా, స్త్రీ సంక్షేమ శాఖలో అమలవుతున్న వివిధ పథకాలపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న ఆహార పదార్థాలు, పోషకాహార లోపం, అతి తీవ్ర పోషకాహార లోపం గల పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకొని పోషకాహార లోపం పిల్లలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చేయవలసిన ప్రక్రియ గురించి సూపర్వైజర్లకు సూచనలు చేశారు. ప్రతి సూపర్వైజర్ ప్రతి నెల 20 అంగన్వాడి కేంద్రాలు సందర్శించాలని, అక్కడ జరుగుతున్న కార్యక్రమాలపై అంగన్వాడీ టీచర్ కు ఎప్పటికప్పుడు మార్గ నిర్దేశం చేయాలని, అక్కడ జరిగే కార్యక్రమాల ఫోటోలు గ్రూపులో పోస్ట్ చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. సమీక్ష సమావేశాలు ప్రతి నెల మొదటి వారంలోనూ చివరి వారంలోనూ నిర్వహిస్తామని, ఇట్టి సమావేశాలకు పోషకాహారం లోపంతో ఉన్న పిల్లల పూర్తి నివేదిక, పోషకాహార లోపానికి కారణాల పూర్తి సమాచారంతో సమావేశాలకు హాజర అవ్వాలని సూపర్వైజర్లకు, సిడిపిఓలకు అదనపు కలెక్టర్ సూచించారు.బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలన కు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. క్షేత్ర స్థాయిలో అంగన్వాడీ కేంద్రాల తనిఖీలు చేపట్టనున్నట్లు, అంగన్వాడీ కేంద్ర ఆయా, టీచర్లు అంగన్వాడీ కేంద్ర పని గంటలు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు కేంద్రంలో వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న అంగన్వాడీ కేంద్రాల నష్టం పై పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సీడీపీవోలు, ఏసీడీపీవోలు, సూపర్వైజర్లు, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు చందన, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలి

- ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగరాణి

**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 18,(మనం న్యూస్ ) :** అంగన్వాడి సేవలను లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగరాణి అన్నారు. పోషణ మాసోత్సవాల లో భాగంగా మండల కేంద్రం లోని బుధవారం నాడు అడవిదేవులపల్లి -3 వ అంగన్వాడీ సెంటర్ లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగరాణి పాల్గొని గర్భిణి, బాలింతలకు పోషకాహారం గురించి అవగాహన కల్పించినారు.అనంతరం చిన్నారులకు అన్న ప్రసారణ కార్యక్రమం చేపట్టినారు .ఈ సమావేశంలో పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగేలాభాలు,తీసుకోకపోవడం వల్ల కలిగే నష్టాల గురించి తల్లులకి వివరించినారు. ఆరోగ్యమైన సమాజాన్ని అందించి దేశ ఆర్థిక అభివృద్ధి కి పాటుపడాలని కోరినారు..ఈ సమావేశంలో టీచర్ రమేష్ ,అంగన్వాడీ టీచర్ లు నారాయణమ్మ ,శోభా ,రమాదేవి ,మణెమ్మ ,రేణుక,తల్లులు, గర్భిణిలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు సరదా వద్దు

- మాదక ద్రవ్యాలు అలవాటైతే భవిష్యత్ నాశనం
- కోహెడ సబ్ ఇన్‌స్పెక్టర్ పుల్ల అభిలాష్




**కోహెడ,సెప్టెంబర్ 18,(మనం న్యూస్):** యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడితే బంగారు భవిష్యత్తుతో పాటు దేశ భవిష్యత్తు నాశనమవుతుందని కోహెడ సబ్‌ఇన్‌స్పెక్టర్ పుల్ల అభిలాష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోహెడ ఎస్.ఐ.పుల్ల అభిలాష్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరదా కోసం మాదక ద్రవ్యాలు తీసుకుంటే నష్టం తప్పదని, ఇలాంటి సరదాలు వద్దని సూచించారు. మాదక ద్రవ్యాలు సేవించినా, కలిగి ఉన్నా చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కష్టపడి చదివిన వారు ఉన్నత శిఖరాలు అధిరోహించి వారి జీవిత కాలం సుఖ, సంతోషాలతో ఆనందంగా గడపుతారన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై చదవకుండా సంతోషంగా ఉన్నామని ఊహించుకుంటే జీవితమంతా కష్టాలు, శ్రమతో గడపాల్సి ఉంటుందన్నారు. మాదక ద్రవ్యాల పై ఎటువంటి సమాచారం ఉన్న పోలీసులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోతి యాదగిరి, అధ్యాపకులు రాజేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రజిత, నీరజ, శ్రీనివాస్, అశోక్, సీతరామయ్య, నరేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజమౌళి, లైబ్రేరియన్ సుజాత, విద్యార్థులు, తదితరులున్నారు.

## బస్సు ప్రమాదంపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలి




**హుస్నాబాద్,సెప్టెంబర్ 18,(మనం న్యూస్):** ఆర్టీసీ బస్సులో కెపాసిటీకి మించి ప్రయాణీకులు ప్రయాణం చేయడంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపే మల్లేష్ ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో నాగారం రోడ్డులో బస్సు టైర్ పేలి ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణీకులు తీవ్ర గాయాలయ్యాయని మరొకరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. ప్రయాణీకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రైవేట్ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణిస్తే ఆర్టీఏ అధికారులు జరిమానాలు విధిస్తున్నారు. అదే ప్రభుత్వ ఆర్టీసీ బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణీకులు ప్రయాణిస్తే చర్యలు తీసుకోరా అంటూ ప్రశ్నించారు. ప్రయాణీకులకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచేటట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపాలని డిమాండ్ చేసారు. బస్సు ప్రమాదంకు బాధ్యులైన అధికారుల పై వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అయిలేని సంజీవరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజు కుమార్, సిపిఐ మండల నాయకులు కాల్వల ఎల్లయ్య, తదితరులున్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**అక్కన్నపేట, సెప్టెంబర్ 18(మనం న్యూస్) :** విద్యార్థులు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని అక్కన్నపేట ఎస్.ఐ.విజయ భాస్కర్ అన్నారు. మండలంలోని అంతకపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో విద్యార్థులకు బుధవారం చటాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ నేటి యువత మత్తుకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మాదక ద్రవ్యాలు, సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న అవాంఛనీయ సంఘటనలు వివరిస్తూ వారికి విధించే శిక్షలు తెలియజేసారు. మహిళలు, బాలికలు అభద్రతాభావానికి లోను కావద్దని, ఎలాంటి సమస్య వచ్చినా ఎదురించి నిలవలన్నారు. మహిళలు పట్ల ఏవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగనాయక్, తదితరులున్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది

- మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత

**హుస్నాబాద్,సెప్టెంబర్ 18,(మనం న్యూస్):** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది అని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. పట్టణ కేంద్రంలో మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా సి.వి .రామన్, మాంటేస్సోరి స్కూల్ విద్యార్థులకు డిఆర్సిసి, కంపోస్ట్ షెడ్ల వద్ద చెత్తను వేరు చేసి కంపోస్ట్ ఎరువును తయారు చేసే విధానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ విద్యార్థులు సైతం తల్లిదండ్రులకు పర్యావరణ రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మల్లిఖార్జున్ గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, కౌన్సిలర్‌లు కొంకటి నళిని, భోజు రమాదేవి, బొజ్జ హరీష్, సానిటరీ ఇన్స్పెక్టర్లు బాల ఎల్లం, తదితరులున్నారు.

## బాలికల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా న్యాయ అధికార సేవ సంస్థ కార్యదర్శి దీప్తి



**నల్లగొండ, సెప్టెంబర్ 18 (మనం న్యూస్) :** బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి దీప్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో బాలికల సంరక్షణ, చట్టాలు హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలపై జరిగే అఘాయిత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్య ద్వారా సమాజంలో అసమానతలు తొలగిపోతాయనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో హాస్టల్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ భీమనపల్లి శ్రీకాంత్ తదితరుల పాల్గొన్నారు.

## చిట్యాల వ్యాపారస్తులు ఎమ్మెల్యేకు వినతి పత్రం



**చిట్యాల, సెప్టెంబర్ 18(మనం న్యూస్) :** చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణ సమయంలో రోడ్డుకు ఇరువైపులా ప్రజలకు వ్యాపారస్తులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా పనులు చేపట్టాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్ రెడ్డి తో కలిసి వ్యాపారస్తులు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, వ్యాపారస్తులు పాల్గొన్నారు .

## సురక్షిత నీరుతో... ఆరోగ్యం పదిలం

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 18 (మనం న్యూస్) :** సురక్షిత తాగునీరు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్ అన్నారు. బుధవారం మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామంలో శేషగాని సైదులు వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తాజా ఆహారంతో పాటు స్వచ్ఛమైన నీటిని సేవించాలని కోరారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ జాబ్ లకు ఎదురు చూడకుండా, వాటర్ ప్లాంట్, ఇతర స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించాలన్నారు. వ్యవసాయం, ఇతర అనుబంధ రంగాలు పల్లె ప్రజల జీవన ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తాయన్నారు.

# జమిలికి కేంద్ర కేబినేట్ ఓకే



## ప్రజాస్వామ్య బలోపేతానికి ముందడుగు.. : ప్రధాని మోదీ

జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికకు కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపడంతో దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కమిటీ సిఫార్సులను ఆమోదించింది. దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ'ఎక్స్' వేదికగా స్పందించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత శక్తిమంతంగా, భాగస్వామ్యయుతంగా మార్చే కీలక ముందడుగుగా పేర్కొన్నారు. ఉన్నతస్థాయి కమిటీకి నాయకత్వం వహించినందుకు, నివేదిక రూపకల్పనలో భాగంగా అన్ని వర్గాలతో విస్తృత చర్చలు జరిపినందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు అభినందనలు తెలిపారు. 'ఒక దేశం ఒకే ఎన్నికలు' విధానాన్ని అమలు చేయడం ద్వారా ఎన్నికల పక్రియ సులభతరం అవుతుందని, తద్వారా వేగవంతమైన ఆర్థికాభివృద్ధి సాధ్యమని కమిటీ తన నివేదికలో పేర్కొంది. పదేపదే ఎన్నికల వల్ల వలస కార్మికులు పలుమార్లు ఓటేయడం కోసం సెలవులపై తమ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని.. దీంతో ఉత్పత్తిలో అంతరాయం కలుగుతోందని వెల్లడించింది. దీన్ని నివారించాలంటే జమిలి ఎన్నికలే ఏకైక పరిష్కారమని పేర్కొంది. దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. 18 రాజ్యాంగ సవరణలను ప్యానల్ సిఫార్సు చేసింది.



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (మనం న్యూస్):** దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను కేంద్ర మంత్రి వర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. గతనెల స్వాతంత్య్ర దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే కోవింద్ కమిటీని వేసి నివేదకి రూపొందించారు. దీనిని ఆధారంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది. అంతా సానుకూలంగా తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు సమాచారం. ఇకపోతే జమిలితో తరచూ ఎన్నికల నివారణతో పాటు, దేశంపై అధిక ఖర్చుల భారం తప్పనుంది.

## చరిత్రాత్మక నిర్ణయం

### ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు

జమిలికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడాన్ని బీజేపీ నాయకులతో పాటు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు స్వాగతించాయి. రాష్ట్రాల్లో వేర్వేరు సమయాల్లో ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత విధానంతో అభివృద్ధికి విఘాతం కలుగుతోందని, ఖజానాపై భారం పడుతోందని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఎన్నికల ప్రక్రియను క్రమబద్ధం చేయడానికి జమిలికి కేంద్రం ఆమోదం తెలిపిందని, తద్వారా ఎన్నికల ఖర్చు తగ్గుతుందని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఎల్జేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ కొనియాడారు. జమిలితో దేశంలో తరచూ ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం తప్పుతుందని జేడీ(యూ) అధికార ప్రతినిధి రాజీవ్ రంజన్‌ప్రసాద్ పేర్కొన్నారు. రాజకీయ సుస్థిరతకు, ప్రజాసామ్య పటిష్ఠానికి కేంద్రం మైలురాయిలాంటి నిర్ణయం తీసుకుందని యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రశంసించారు. జమిలి ప్రక్రియను తొలి ప్రధాని నెహ్రూయే ప్రారంభించారని, ఆయన చేసింది తప్పని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే నిరూపిస్తారా అని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ప్రశ్నించారు.

## జమిలి ఆచరణాత్మకం కాదు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడాన్ని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా విమర్శించాయి. ఈ విధానం ఆచరణాత్మకం కాదని, రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, సమాఖ్య విధానానికి వ్యతిరేకమని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శించారు. మోదీ ప్రభుత్వం అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. జమిలి విధానాన్ని దేశం అంగీకరించబోదని పేర్కొన్నారు. 'ఒక దేశం.. ఒకేసారి ఎన్నికలు' అంశం బీజేపీ మరో చౌకబారు ఎత్తుగడ అని టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ విమర్శించారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలంటున్న బీజేపీ.. ప్రస్తుతం హరియాణా, జమ్మూ కశ్మీర్తో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. మహారాష్ట్ర, హరియాణా ఎన్నికలను ఒకేసారి నిర్వహించలేని కేంద్రం జమిలి పాట పాడుతోందని శివసేన (యూబీటీ) విమర్శించింది. నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం, మహిళపై నేరాలు, రైతుల కష్టాలు వంటి సమస్యలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వానికి జమిలి ఎన్నికల అంశం మాత్రం చాలా ముఖ్యమైపోయిందని ఆ పార్టీ అధికార ప్రతినిధి, ఎంపీ అరవింద్ సావంత్ వ్యాఖ్యానించారు. ఒక దేశం.. ఒకేసారి ఎన్నికల ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడాన్ని అదే పార్టీకి చెందిన మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే 'జోక్'గా అభివర్ణించారు. త్వరలో నిర్వహించాల్సిన అన్ని ఎన్నికలను ఐదేళ్ల పాటు వాయిదా వేసేందుకు కేంద్రం కుయుక్తులు పన్నుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం రాష్ట్రాల హక్కులను హరిస్తుందని సీపీఐ ప్రధాన కార్యదర్శి డీ రాజా ఆందోళన వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికలు సమాఖ్య విధానాన్ని, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తాయని మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. రాష్ట్రాల్లో వేర్వేరు సమయాల్లో ఎన్నికలు జరగడం వల్ల ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు తప్ప ఎవరికీ ఎలాంటి సమస్య లేదని వ్యాఖ్యానించారు. దేశాన్ని ఎప్పటికీ తామే పాలించాలని ఆరాటపడుతున్న బీజేపీ జమిలి ఎన్నికల కోసం ప్రయత్నిస్తోందని జేఎంఎం విమర్శించింది. మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనను చీల్చిన బీజేపీ.. ఝార్ఖండ్లో జేఎంఎంను దెబ్బతీయాలని చూస్తోందని ఆ పార్టీ ఎంపీ మహువా మాఝీ ఆరోపించారు. జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలను నాశనం చేయాలన్నదే బీజేపీ ఎజెండా అని పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయాన్ని ఆప్ కూడా తీవ్రంగా వ్యతిరేకించింది. 4 రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం చేతకానప్పుడు దేశమంతా ఒకేసారి ఎన్నికల గురించి మాట్లాడడం విడ్డూరమని ఎద్దేవా చేసింది. కాగా, కేంద్రం నిర్ణయానికి బీఎస్పీ మద్దతు తెలిపింది. ఈ విషయంలో తమ పార్టీ అనుకూల వైఖరి అవలంబిస్తుందని, దేశ ప్రయోజనాలే జమిలి లక్ష్యం కావాలని మాయావతి అన్నారు.

## కాశ్మీర్‌లో పోలింగ్ ప్రశాంతం

### 59శాతం పోలింగ్ నమోదు

**శ్రీనగర్, సెప్టెంబర్ 18 :** జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దాదాపు 59శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల ముఖ్య కమిషనర్ పీకే పోలె వెల్లడించారు. కిశ్త్‌వాడ్‌లో అత్యధికంగా 77శాతం, పుల్వామాలో అత్యల్పంగా 46శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. అన్ని చోట్లా ఓటింగ్ పక్రియ ప్రశాంతంగా జరిగిందన్న ఆయన.. ఎక్కడా రీపోలింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా.. తొలి దశలో 24 స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 24 అసెంబ్లీ స్థానాల్లో దాదాపు 23లక్షల మంది ఓటర్లు 219 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. సెప్టెంబరు 25 రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## చంద్రయాన్-4 మిషన్‌కు కేంద్రమంత్రి వర్గం ఆమోదం

### చంద్రుడి నుంచి మట్టి రాళ్లు తెచ్చేలా ప్రణాళిక

### 2040లోగా మానవుడు వెళ్లి తిరిగి వచ్చేలా పరిశోధనలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 :** కేంద్ర కేబినెట్ తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. చంద్రయాన్ 3తో భారత్ సక్సెస్ సాధించగా.. ఇదే సిరీస్ లో చంద్రయాన్ 4 మిషన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. చంద్రయాన్ 3తో భారత్ చంద్రుడి దక్షిణ ధృవంపై విజయవంతంగా ల్యాండింగ్ చేసి సంచలన విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు చంద్రయాన్ 4 మిషన్ ద్వారా చంద్రుడి సౌత్ పోల్ మీద నుంచి శాంపిల్స్ సేకరించి భారత్ కు తీసుకురావడం, చందమామ నుంచి చంద్రయాన్ 3 నుంచి అవసరమైన టెక్నాలజీని సైతం తిరిగి తేవాలని కేంద్ర భావిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం బుధవారం నాడు సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. చంద్రుడి మీదకి వెళ్లడంతో పాటు అక్కడి నుంచి భూమికి తిరిగొచ్చేలా టెక్నాలజీని చంద్రయాన్ 4లో అభివృద్ధి చేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ చంద్రయాన్4 ద్వారా 2040 నాటికి చంద్రునిపై ల్యాండింగ్ కావడంతో పాటు అక్కడి నుంచి శాంపిల్స్ సేకరించి, రక్షితంగా తిరిగి భూమికి తిరిగి రావడం టార్గెట్. 2035 నాటికి భారత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసేందుకు కేబినెట్ లో చర్చ జరిగింది. దాంతో పాటు చంద్రయాన్ 4 మిషన్ ద్వారా 2040 నాటికి చంద్రునిపై ల్యాండింగ్ అయి, అక్కడినుంచి భూమి మీదకి సురక్షితంగా ల్యాండింగ్ కావాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. చంద్రయాన్3 ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై దక్షిణ ధృవంపై సురక్షింగా ల్యాండింగ్ అయింది. కొన్ని రోజులపాటు మనకు సిగ్నల్స్ పంపినట్లు ఇస్రో సైంటిస్టులు తెలిపారు. కానీ కొన్నిరోజులకు అక్కడ సూర్యుడు లేకపోవడంతో ల్యాండర్ పనిచేయడం ఆగిపోవడంతో మిషన్ అక్కడితో ఆగిపోయింది. తాజాగా చంద్రయాన్ 4 ద్వారా గత మిషన్ లో చేసిన ప్రయోగాలకు కొనసాగింపుగా.. చంద్రుడి మీద ల్యాండ్ అయి అక్కడి నుంచి ప్రయోగాలకు అవసరమైన శాంపిల్స్ తిరిగి తీసుకువచ్చి సత్తా చాటాలని కేంద్ర మంత్రివర్గం భావిస్తోంది. అంతరిక్ష వాహక నౌకనుఅభివృద్ధి సహా ప్రయోగం బాధ్యతలను ఇస్రో తీసుకుంది. ప్రస్తుతం ఇస్రోలోని పద్ధతుల ద్వారా ప్రాజెక్ట్ సమర్థవంతంగా నిర్వహించాలని, పనులను సైతం ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తారు. ఆమోదం పొందిన 36 నెలల్లో మిషన్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు పడతాయని కేబినెట్ స్పష్టం చేసింది. స్వదేశీ టెక్నాలజీతో చంద్రయాన్ 4 మిషన్ ను రూపొందించి సక్సెస్ చేయాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా ఎన్నో రంగాల వారికి దీని వల్ల ఉపాధి దొరకడంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థకు సైతం దోహదపడుతుందని ఎలాన్ చేశారు. చంద్రయాన్4 మిషన్ కోసం మొత్తం నిధుల రూ. 2104.06 కోట్ల మేర అవసరం. కాగా, చంద్రయాన్ 4 మిషన్ లాంచింగ్ వెహికల్, ఒఓ3 రెండు ప్రయోగ వాహకనౌకల మిషన్లు, స్పేస్ నెట్‌వర్క్ సహకారం, ప్రయోగానికి ముందు చేసే పరీక్షలకు ఖర్చు అవుతుంది. వీటితోపాటు చంద్రుని ఉపరితలంపై చంద్రయాన్ 4 ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ అయి, అక్కడ మనకు కావాల్సిన శాంపిల్స్ సేకరించి భూమికి సురక్షితంగా తిరిగి రావడం మిషన్ ఉద్దేశం. ఈ మిషన్ ద్వారా చంద్రుడి మీదకు మనుషులను పంపి అధ్యయనం కోసం శాంపిల్స్ సేకరించే అవకాశం ఉంది.




## పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి

మొదటి పేజీతరువాయి...

రూ.13 లక్షల కోట్లుగా ఉందని పేర్కొన్నారు. ఎన్‌పీఎస్‌లో పెట్టుబడులు ఈక్విటీలో 14 శాతం, కార్పొరేట్ డెట్‌లో 9.1 శాతం, ప్రభుత్వ సెక్యూరిటీల్లో 8.8 శాతం చొప్పున ప్రతిఫలం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌పీఎస్ ఖాతాకు వాత్సల్య అదనం. చిన్నారుల పేరు మీద ఎవరైనా ఖాతా తెరిస్తే వారికి 18 ఏళ్లు వచ్చాక సాధారణ ఖాతాగా మారుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించాయి. పథకం ప్రారంభం సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ కొందరు చిన్నారుల పేరు మీద వాత్సల్య ఖాతాలను ప్రారంభించింది. తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా వాత్సల్య స్కీమ్‌లో ఎప్పటికప్పుడు మార్పులు చేపడతామని ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు మద్దిరాల ఈ సందర్భంగా తెలిపారు.

## రాహుల్ ప్రాణాలకు ముప్పు

### ప్రధాని మోదీ, షాకు తెలిసే కుట్ర

### బీజేపీ నేతల బెదిరింపులే నిదర్శనం: కేసీ వేణుగోపాల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రాణాలకు ముప్పు ఉందని ఆ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తంచేశారు. ఆయనను అంతమొందించేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని, వారం రోజులుగా బీజేపీ నాయకుల బెదిరింపులే అందుకు నిదర్శనమన్నారు. బుధవారం కాంగ్రెస్ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఎంపీ అభిషేక్ సింఘ్వీ ఢిల్లీలో, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాకు తెలిసే రాహుల్‌పై కుట్ర జరుగుతోంద ని వేణుగోపాల్ ఆరోపించారు. రాహుల్‌కున్న ప్రజాదరణను బీజేపీ సహించలేకపోతోందన్నారు. మోదీ ప్రభుత్వం రాహుల్పై ద్వేషాన్ని, హింసను ప్రేరేపిస్తోందని సింఘ్వీ మండిపడ్డారు. ఇందిరాగాంధీకి పట్టిన గతే రాహుల్కు పడుతుందని బీజేపీ బెదిరిస్తోందని సిద్ధరామయ్య అన్నారు. రాహుల్‌ను బెదిరించిన అందరిపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ ఐదేళ్లపాటు పాలన కొనసాగించలేరని స్పష్టమవుతోందని, నితీశ్ కుమార్, చంద్రబాబు ఎక్కువకాలం కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉండరనిపిస్తోందన్నారు. రాహుల్‌కు తగిన భద్రత కల్పించాలని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## అభివృద్ధి కొనసాగింపునకు స్థానిక ఎన్నికల్లో

# కాంగ్రెస్‌ను గెలిపించాలి



### ప్రమాదాల నివారణకు ఫ్లై ఓవర్ల నిర్మాణం

### రైస్ ఇండస్ట్రీస్ ఏర్పాటులో మిర్యాలగూడకు ప్రత్యేక గుర్తింపు

### యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ను త్వరలో పూర్తి చేస్తాం

### ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 18 (మనం న్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం సంక్షేమ పథకాల అమలు జరుగుతోందని. క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనుల కొనసాగింపుకు లోకల్ బాడీ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని అద్దంకి నార్కెటపల్లి హైవేపై రామచంద్రగూడెం వై జంక్షన్ సహా నందిపాడు, చింతపల్లి, ఈదులగూడ బైపాస్‌ల వద్ద రూ.180 కోట్లతో చేపట్టనున్న ఈ అండర్ పాస్ నిర్మాణాలకు బుధవారం స్థానిక వై జంక్షన్ వద్ద ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వరద బాధితులకు పంపిణీ చేయనున్న సుమారు 30 టన్నుల బియ్యం తరలించే వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. మిర్యాలగూడ పట్టణంలోని హైవే పై ప్రధాన రోడ్డు క్రాసింగ్‌ల వద్ద అనేక రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రమాదాల నివారణకు సత్వరమే అండర్ పాస్ నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. బియ్యం ఉత్పత్తికి ఆధునిక సాంకేతికతతో రైస్ ఇండస్ట్రీస్ ఏర్పాటు నుంచి దేశ విదేశాలకు బియ్యాన్ని ఎగుమతి చేస్తున్న మిర్యాలగూడ ప్రాంతానికి ఆసియా ఖండంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రజల అవసరాల మేరకు విద్యుత్ ఉత్పత్తిని అందించేందుకు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ పనులను కొద్ది నెలల్లో కంప్లీట్ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేసి ఈ ప్రాంతాన్ని వరి సాగుకు కేరాఫ్‌గా మార్చిందన్నారు. పారిశ్రామికంగా... ఆర్థికంగా ఈ ప్రాంతం అభివృద్ధి సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సాగర్ ప్రాజెక్టు కారణమన్నారు. ప్రపంచ బ్యాంకు నిధులతో సాగర్ ఎడమ కాల్వ లైనింగ్ ను పూర్తిచేసినట్లు తెలిపారు. ఎస్ఎల్ బీసీ నిర్మాణ పనులను మాజీ సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది నెలలకే ఉమ్మడి నల్గొండ జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించామన్నారు. సింగిల్ రోడ్లను డబల్ రోడ్లుగా మార్చే పనులు కొనసాగుతున్నాయన్నారు. అమృత్ స్కీం కింద రూ.316 కోట్ల నిధులను తెచ్చామన్నారు. రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు వచ్చే నెల అందిస్తామన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మిరెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు అవసరమైన నిధులను కేటాయించిందన్నారు. మంత్రులు, ఎంపీ సహకారంతో మిర్యాలగూడ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ పట్టణంలో క్లియో అరేనా స్టేడియంలో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ వేడుకలకు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఈఎన్ సీ మధుసూదన్ రెడ్డి, క్యూబ్ హైవేస్ చైర్మన్ హరి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా, పట్టణ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, తమ్మడబోయిన అర్జున్, సిద్ధూ నాయక్, పొదిల వెంకన్న, స్కైలాబ్ నాయక్, మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకట రమణ చౌదరి, సంతోష్ రెడ్డి, కర్నాటి రమేష్, తదితరులు ఉన్నారు.



మనం
Follow : @Manamnews



## పంజాబ్ హెడ్‌కోచ్‌గా పాంటింగ్



ఐపీఎల్ ప్రారంభ సీజన్ (2008) నుంచి ఈ లీగ్‌లో ఆడుతున్నా ఇప్పటి దాకా టైటిల్ నెగ్గని జట్లలో ఒకటైన పంజాబ్ కింగ్స్ మరోసారి హెడ్‌కోచ్‌ను మార్చింది. ఆస్ట్రేలియా దిగ్గజ సారథి రికీ పాంటింగ్‌ను తమ హెడ్‌కోచ్‌గా నియమించుకుంది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. పాంటింగ్ నాలుగేండ్ల పాటు పంజాబ్‌కు కోచ్‌గా ఉండేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడని తెలిపింది. ట్రెవర్ బైలిస్ స్థానంలో హెడ్‌కోచ్ బాధ్యతలు చేపట్టనున్న పాంటింగ్‌కు కోచింగ్ సిబ్బంది విషయంలో పంజాబ్ పూర్తి స్వేచ్ఛనిచ్చినట్టు తెలుస్తోంది. గత ఏడేండ్ల పాటు ఢిల్లీ క్యాపిటల్స్‌కు కోచ్‌గా పని చేసిన పాంటింగ్.. 2025 సీజన్ నుంచి కొత్త ఫ్రాంచైజీకి సేవలందించనున్నాడు.

## తెలంగాణ బాక్సర్‌కు డీఎస్పీ ఉద్యోగం



తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్కు రాష్ట్ర ప్రభుత్వం డీఎస్పీ ఉద్యోగం కల్పించింది. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని డీజీపీ జితేందర్ నిఖత్కు బుధవారం అందజేశారు. వరల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన ఆమెకు గ్రూప్-1 స్థాయి ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. సెక్షన్ 4లోని తెలంగాణ రెగ్యులేషన్ ఆఫ్ అపాయింట్‌మెంట్సుకు సవరణ చేసి నిఖత్‌కు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం ఇవ్వాలని హోంశాఖను ఆదేశించింది. తాజాగా దానికి సంబంధించిన నియామక పత్రాన్ని నిఖత్ జరీన్‌ను అందజేశారు. కాగా, నిజామాబాద్‌కు చెందిన నిఖత్‌కు గత ప్రభుత్వం నజారానతో పాటు, నివాస స్థలాన్ని కేటాయించిన సంగతి తెలిసిందే. అలాగే కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డును ప్రధానం చేయగా, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 కేడర్ ఉద్యోగం ఇచ్చింది. అలాగే కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డును ప్రధానం చేయగా, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 కేడర్ ఉద్యోగం ఇచ్చింది. వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో నిఖత్ వరుసగా రెండు సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. 2022, 2023 పోటీలో టైటిల్ అందుకుంది. అలాగే కామన్వెల్త్ గేమ్‌లో స్వర్ణం, ఏషియన్ గేమ్స్‌లో కాంస్య పతకాలు సాధించింది. కాగా, ఇటీవల జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లో నిఖత్ నిరాశపరిచింది. మహిళల 50 కేజీల విభాగంలో ప్రీక్వార్టర్స్‌లోనే ఇంటిముఖం పట్టింది.

# భారత్ బెర్తుకు ముప్పు.. బంగ్లాదేశ్‌కు ఛాన్స్



ఇండియా-బంగ్లాదేశ్ సమరానికి రంగం సిద్ధమైంది. భారత్ పర్యటనలో భాగంగా బంగ్లాదేశ్ రెండు టెస్టులు, మూడు టీ20లు ఆడనుంది. చెన్నైలోని చెపాక్ వేదికగా రేపటి నుంచి తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో వరల్ టెస్టు ఛాంపియన్షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ బెర్తు రేసు మళ్లీ మొదలైంది. గత రెండు డబ్ల్యూటీసీ ఫైనల్స్కు టీమిండియా అర్హత సాధించింది. కానీ ప్రపంచ టెస్టు ఫార్మాట్ విజేతగా గద అందుకోలేకపోయింది. ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరుకోవడానికి సిద్ధమైంది. ప్రస్తుత డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. అయితే ఫైనల్ చేరుకోవడం రోహిత్ సేనకు నల్లేరు మీద నడకగా సాగేలా లేదు. టాప్-4లో ఉన్న ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ జట్లతోనే భారత్ మిగతా మ్యాచ్లను ఆడనుంది. వరల్ టెస్టు ఛాంపియన్‌షిప్ టేబుల్లో భారత్ (74 పాయింట్లు, 68.52 %), ఆస్ట్రేలియా (90 పాయింట్లు, 62.50 %), న్యూజిలాండ్ (36 పాయింట్లు, 50 %), బంగ్లాదేశ్ (33 పాయింట్లు, 45.33 %) టాప్-4లో ఉన్నాయి. డబ్ల్యూటీసీ సైకిల్ ముగింపులోపు ఇండియా మరో పది టెస్టులు ఆడనుంది. అందులో బంగ్లాతో రెండు, కివీస్తో మూడు, ఆసీస్‌తో అయిదు టెస్టులు ఆడనుంది. అయితే బంగ్లాదేశ్తో సిరీస్ అంటే తేలికగా తీసుకునే పరిస్థితి లేదు. పాకిస్థాన్‌ను క్లీన్ స్వీప్ చేసిన కొత్త ఉత్సాహంతో బంగ్లా ఉంది. డబ్ల్యూటీసీ ఫైనల్ చేరుకోవాలంటే భారత్ కనీసం అయిదు మ్యాచ్లు గెలవాల్సి ఉంది. అప్పుడే టీమిండియాకు మెరుగైన అవకాశాలుంటాయి. ఆరు విజయాలు సాధిస్తే దాదాపు ఫైనల్ చేరినట్లే. దాదాపు దశాబ్దం నుంచి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ విజయం కోసం ఎదురుచూస్తున్న ఆస్ట్రేలియాతో ప్రమాదం పొంచి ఉంది. కాబట్టి కంగారూ గడ్డపై అడుగు పెట్టకముందే ఫైనల్ బెర్తును రోహిత్ సేన ఖరారు చేసుకో వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బంగ్లా, కివీస్ సిరీస్ విజయం భారత్కు తప్పనిసరిగా మారింది. అయితే మిగిలిన పది టెస్టుల్లో అయిదింట్లో గెలిచి, అయిదింట్లో ఓడితే టీమిండియా విజయ శాతం 58.77గా మారుతుంది. ఇది ఫైనల్ అవకాశాలను సంక్లిష్టం చేస్తుంది. మరోవైపు అనూహ్యంగా నాలుగోస్థానానికి వచ్చిన బంగ్లాదేశ్‌కు ఫైనల్‌కు చేరుకోవడానికి ఛాన్స్ ఉంది. భారత్ చేతిలో చిత్తుగా 0-2తో ఓడినా వాళ్లకు ఛాన్స్ ఉంది. ఎలా అంటే.. బంగ్లాదేశ్ మరో ఆరు టెస్టులు ఆడనుంది. భారత్ మినహా మిగిలిన వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో స్వదేశంలో చెరో రెండు టెస్టుల సిరీస్ ఆడనుంది. అయితే వీటిని బంగ్లా తప్పక విజయం సాధించాలి. అప్పుడు అంతిమంగా 56.25 విజయశాతంతో డబ్ల్యూటీసీ 2023-25ను ముగిస్తుంది. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడి ఫైనల్‌కు చేరే అవకాశం ఉంటుంది. కాగా, మిగిలిన ఆరు టెస్టుల్లో బంగ్లా నాలుగు విజయాలు, రెండింటిని డ్రాగా ముగిస్తే బంగ్లా విజయ శాతం 60+గా సాధిస్తుంది. అప్పుడు ఫైనల్ బెర్తుకు అవకాశాలు మెరుగవుతాయి. ఇక అన్నింట్లో గెలిస్తే 72.91 శాతంతో బెర్తును దాదాపు ఖాయం చేసుకుంటుంది.

# జడేజాను ఊరిస్తున్న వరల్డ్ రికార్డు!




భారత్-బంగ్లాదేశ్ సమరానికి రంగం సిద్ధమైంది. భారత పర్యటనలో భాగంగా బంగ్లాదేశ్ రెండు టెస్టులు, మూడు టీ20లు ఆడనుంది. చెన్నైలోని చెపాక్ వేదికగా రేపటి నుంచి తొలి టెస్టు ప్రారంభం కానుంది. టీమిండియానే ఫేవరేట్ అయినప్పటికీ, పాకిస్థాన్ను వాళ్ల సొంతగడ్డపై బంగ్లాదేశ్ క్లీన్‌స్వీప్ చేయడంతో సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. భారత్ను దీటుగా ఎదుర్కొంటుందా, పాకిస్థాన్‌ను ఓడించినట్లేగానే టీమిండియాకు బంగ్లాదేశ్ షాక్ ఇస్తుందా అనే ప్రశ్నలు మొదలయ్యాయి. మరోవైపు భారత తుదిజట్టులో ఎవరెవరికి చోటు దక్కుతుందనే ఉత్కంఠ మొదలైంది. ఇక తొలి టెస్టు వేదిక అయిన చెపాక్ కూడా సాధారణంగా స్పిన్నర్లకు స్వర్గధామంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో భారత్ రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్తో పాటు అక్షర్ పటేల్నా లేదా కుల్దీప్ యాదవ్‌ను ఎంపిక చేస్తారా అనే ప్రశ్న అభిమానులను వెంటాడుతోంది. అయితే స్టార్ ఆలౌరౌండర్ రవీంద్ర జడేజా వరల్ రికార్డుపై కన్నేశాడు. మరో ఆరు వికెట్లు సాధిస్తే అరుదైన జాబితాలో చోటు సంపాదిస్తాడు. టెస్టు క్రికెట్లో 300 వికెట్లు, 3000+ పరుగులు సాధించిన భారత మూడో ఆల్రౌండర్‌గా జడేజా చరిత్ర కెక్కుతాడు. ఓవరాల్గా ప్రపంచ క్రికెట్లో ఈ ఘనత సాధించిన 11వ ఆల్రౌండర్‌గా రికార్డు సాధిస్తాడు. జడేజా 72 టెస్టుల్లో 3036 పరుగులు, 294 వికెట్లు తీశాడు. భారత్ తరఫున ఈ ఘనత సాధించిన క్రికెట్లు కపిల్ దేవ్, రవిచంద్రన్ అశ్విన్. కపిల్ దేవ్ 131 టెస్టుల్లో 434 వికెట్లు, 5248 పరుగులు చేశాడు. అశ్విన్ 100 టెస్టుల్లో 516 వికెట్లు, 3309 పరుగులు సాధించాడు. ఇక ఈ రికార్డు సాధించిన ప్రపంచ స్టార్ ప్లేయర్లలో... ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ షేన్ వార్న్ ఉన్నాడు. వార్న్ 145 టెస్టుల్లో 708 వికెట్లు, 3154 పరుగులు చేశాడు. అలాగే ఇంగ్లండ్ ఆటగాడు స్టువర్ట్ బ్రాడ్ (167 టెస్టుల్లో 604 వికెట్లు, 3662 పరుగులు), ఇంగ్లండ్ ప్లేయర్ ఇయాన్ బోథమ్ (102 టెస్టుల్లో 383 వికెట్లు, 5200 పరుగులు), న్యూజిలాండ్‌కు చెందిన రిచర్డ్ హ్యాడ్లీ (86 టెస్టుల్లో 431 వికెట్లు, 3124 పరుగులు), న్యూజిలాండ్ ప్లేయర్ డేనియల్ వెటోరి (113 టెస్టుల్లో 362 వికెట్లు, 4531 పరుగులు), దక్షిణాఫ్రికా ఆటగాడు షాన్ పొలాక్ (108 టెస్టుల్లో 421 వికెట్లు, 3781 పరుగులు), పాకిస్థాన్‌కు చెందిన ఇమ్రాన్ ఖాన్ (88 టెస్టుల్లో 362 వికెట్లు, 3807 పరుగులు), శ్రీలంక ప్లేయర్ చమిందా వాస్ (111 టెస్టుల్లో 355 వికెట్లు, 3089 పరుగులు) ఉన్నారు.

## చరిత్ర సృష్టించిన అఫ్ఘనిస్థాన్.. తొలిసారి



దక్షిణాఫ్రికాతో జరుగుతున్న వన్డే సిరీస్‌లో అఫ్ఘనిస్థాన్ సంచలన ప్రదర్శన చేస్తోంది. షార్జా వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో సౌతాఫ్రికాను అఫ్గాన్ 33.3 ఓవర్లలోనే 106 పరుగులకు ఆలౌట్ చేసింది. ఏ ఫార్మాట్లో అయినా దక్షిణాఫ్రికా జట్టును అఫ్గానిస్థాన్ ఆలౌట్ చేయడం ఇదే ప్రథమం. సౌతాఫ్రికాతో ఇప్పటివరకు అఫ్గాన్ రెండు వన్డేలు, మూడు టీ20లు ఆడింది. కానీ ఒక్కసారి కూడా గతంలో ఆలౌట్ చేయలేదు. అంతేగాక విజయం కూడా సాధించలేదు. ఈసారి సఫారీలపై తొలిసారి అఫ్గాన్కు గెలుపు రుచి అవకాశం ఉంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా.. ఎడమచేతి వాటం పేసర్ ఫజల్లా ఫరూకీ, 18 ఏళ్ల కుర్రాడు అల్లా గజన్ఫర్ దాటికి పవర్‌ప్లేలోనే 36 పరుగులకు ఏడు వికెట్లు కోల్పోయింది. వికెట్ల వేటను ఫజల్లా ఫరూకీ మొదలు పెట్టాడు. ఓపెనర్ రీజా హెంద్రిక్స్ను (9) మూడో ఓవర్ ఆఖరి బంతికి క్లీన్‌బౌల్ చేశాడు. ఆ తర్వాతి ఓవర్లో కెప్టెన్ మార్క్రమ్ (2) కూడా బౌల్ చేశాడు. అదే జోరును కొనసాగిస్తూ ఫరూకీ తర్వాత ఓవర్లో మరో ఓపెనర్ టోనీ డిజోర్జి (11)ను ఔట్ చేశాడు. ఫరూకీతో గజన్ఫర్ కూడా జత కట్టడంతో సౌతాఫ్రికా బ్యాటర్లు వరుసగా పెవిలియన్కు చేరారు. 17/1, 24/2, 25/3, 29/4, 29/5, 36/6, 36/7.. ఇలా దక్షిణాఫ్రికా వరుసగా వికెట్లు కోల్పోయింది. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన వియాన్ ముల్డర్ (52; 84 బంతుల్లో, 5 ఫోర్లు, 1 సిక్సర్), జార్న్ ఫోర్టుయిన్ (16; 34 బంతుల్లో, 2 ఫోర్లు) ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. వీరిద్దరు ఎనిమిదో వికెట్కు 39 పరుగులు జోడించారు. జోర్న్ను రషీద్ ఖాన్ ఔట్ చేసినప్పటికీ, బర్గర్ (1; 18 బంతుల్లో)తో కలిసి వియాన్ స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. వన్డేల్లో వియాన్ తొలి అర్ధశతకం సాధించడంతో పాటు జట్టు స్కోరు 100 పరుగులను దాటించాడు. అయితే వియాన్ను ఫజాల్లా ఫరూకీ బౌల్ట్ చేసి అతని పోరాటానికి తెరదించాడు. చివరి వికెట్ను రషీద్ తన ఖాతాలో వేసుకుని దక్షిణాఫ్రికాను కుప్పకూల్చాడు. అఫ్గానిస్థాన్ బౌలర్లలో ఫజల్లా ఫరూకీ నాలుగు వికెట్లు, గజన్ఫర్ మూడు, రషీద్ ఖాన్ రెండు వికెట్లు తీశారు.

# 'స్పిరిట్'కు 500 కోట్ల బడ్జెట్



ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' పేరుతో భారీ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఆఖరులో షూటింగ్ను మొదలు పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'కల్కి'తో ప్రభాస్, 'యానిమల్' సినిమాతో దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా పాన్ ఇండియా స్థాయిలో అద్భుత విజయాల్ని సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి కాంబినేషన్‌పై దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేమికుల్లో ఆసక్తి పెరిగిపోతున్నది. ఈ సినిమాలో ప్రభాస్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. కెరీర్లో తొలిసారి ఆయన పోలీస్ పాత్రను చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా బడ్జెట్ గురించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నది. దాదాపు 500 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించేందుకు ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. హాలీవుడ్ స్థాయిలో యాక్షన్ హంగులు, స్పెషల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దబోతున్నారని, బడ్జెట్ విషయంలో అన్‌కాంప్రమైజ్డ్‌గా ఉండాలని దర్శకుడు సందీప్ రెడ్డి నిర్ణయించుకున్నారని బాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్నది.

# బయటే రక్షణ లేదు!



మలయాళ సినీరంగంపై జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ అనంతరం ఫిల్మ్ ఇండస్ట్రీలో మహిళలపై లైంగిక వేధింపులు, క్యాస్టింగ్ కౌచ్ అంశాలు మరోసారి తీవ్ర చర్చకు దారి తీశాయి. ఈ వ్యవహారంపై పలువురు సినీ తారలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కన్నడ భామ శ్రద్ధా శ్రీనాథ్ సినీరంగంలో క్యాస్టింగ్ కౌచ్, మహిళల భద్రత గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. సినీరంగంలో క్యాస్టింగ్ కౌచ్ జరిగేది నిజమేనని, అయితే తాను మాత్రం అలాంటి చేదు అనుభవాలను ఎప్పుడూ ఎదుర్కోలేదని చెప్పింది. నిజం చెప్పాలంటే సినీరంగంలో కంటే బయటి సమాజంలోనే మహిళలకు రక్షణ కరువైందని అభిప్రాయపడింది. 'ఈ విషయాన్ని అందరూ ఒప్పుకోవాలి. సమాజంలో మహిళలపై దారుణమైన నేరాలు జరుగుతున్నాయి. ఒంటరిగా కారులో వెళ్లాలంటే భయపడే పరిస్థితులు ఉన్నాయి. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేస్తూ ధైర్యంగా ఉండలేకపోతున్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలి' అని శ్రద్ధా శ్రీనాథ్ చెప్పుకొచ్చింది. నానితో కలిసి నటించిన 'జెర్సీ' సినిమాతో ఈ భామ తెలుగులో మంచి గుర్తింపును సంపాదించుకుంది. అనంతరం వెంకటేష్ సరసన 'సైంధవ్' చిత్రంలో కూడా నటించింది.

## బీటెక్‌లో మిస్సయ్యాను కొంచెంలో..




విశ్వక్‌సేన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మెకానిక్ రాకీ'. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం ఈ సినిమా నుంచి 'ఓ పిల్లా..' అంటూ సాగే రెండో గీతాన్ని విడుదల చేశారు. జేక్స్ బిజోయ్ స్వరాలను సమకూర్చిన ఈ పాటను కృష్ణచైతన్య రాయగా.. నకాష్ అజీజ్ ఆలపించారు. 'ఓ పిల్లో..బీటెక్‌లో మిస్సయ్యానే నిన్నే కొంచెంలో.. ఇవాళో, రేపట్లో నిన్నైతే సెట్ చేస్తానే తొందర్లో..' అంటూ రొమాంటిక్ గీతంగా మెప్పిస్తున్నది. విశ్వక్‌సేన్, మీనాక్షి చౌదరి మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంది. కాలేజీ రోజుల్లో తాను ఇష్టపడిన అమ్మాయిని హీరో చాలా ఏళ్ల తర్వాత కలుసు కుంటాడు. ఆ సమయంలో అతని మదిలోని భావాలను ఆవిష్కరిస్తూ ఈ పాటను రూపొందించామని దర్శకుడు తెలిపారు. శ్రద్ధా శ్రీనాథ్, నరేష్, వైవా హర్ష తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, రచన-దర్శకత్వం: రవితేజ ముళ్లపూడి.

## ఇదేంట్రా.. ఇంత షాక్ ఇచ్చింది!!



జాన్వీ కపూర్ ప్రముఖ నటి దివంగత శ్రీదేవి కుమార్తె. శ్రీదేవి తమిళనాడులో పుట్టి పెరిగింది. తరువాత తెలుగులో మంచి క్రేజ్ తెచ్చుకుని తరువాత బాలీవుడ్‌లో సెటిల్ అయి ఏకంగా అక్కడే బోనీ కపూర్‌ను వివాహం చేసుకుని సెటిల్ అయింది. అయితే ముంబైలో సెటిల్ అవడానికి ముందు తన జీవితంలో ఎక్కువ భాగం చెన్నైలో గడిపింది శ్రీదేవి.. ఇక అలాంటి నటి కడుపున జన్మించిన జాన్వీ కపూర్ తాజాగా మంగళవారం తమిళంలో అనర్గళంగా మాట్లాడడం అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచింది. 'దేవర' ప్రమోషన్లో భాగంగా ఆమె ఎన్టీఆర్‌తో కలిసి చెన్నైలో మీడియాతో సంభాషించారు. తమిళంలో మాట్లాడుతూ, చెన్నై అనగానే తనకు ముందుగా గుర్తుకు వచ్చేది తన తల్లి అని, నగరంలో తనతో గడిపిన గొప్ప జ్ఞాపకాలన్నీ ఆమె అన్నారు. ఆమె చెన్నైని తన ఇల్లు అని అభివర్ణించింది. ఆమె చిన్న ప్రసంగానికి ప్రేక్షకుల నుండి ఉరుములతో కూడిన స్పందన వచ్చింది. 'దేవర'లో ఆమె తమిళ అమ్మాయి తంగం అనే పాత్రను పోషించింది. ఇక చిన్నప్పుడే జాన్వీ కపూర్ తన తల్లి దగ్గర తమిళం నేర్చుకున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఇది ఒకరకంగా షాకింగ్ విషయం అనే చెప్పాలి. ఎందుకంటే ఆమె హిందీలో మాత్రమే మాట్లాడుతుందని అనుకుంటే తమిళంలో మాట్లాడుతూ షాక్ ఇచ్చింది.

\- జాన్వీ కపూర్

## అన్ని కళల్లో నాటకం గొప్పది

దిలీప్ ప్రకాష్, రెజీనా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఉత్సవం'. అర్జున్‌సాయి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సురేష్ పాటిల్ నిర్మించారు. నాటకరంగం నేపథ్య కథాంశంతో రూపొందిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో సురభి నాటకరంగం కళాకారులను చిత్రబృందం సత్కరించింది. ఈ సందర్భంగా నటుడు అలీ మాట్లాడుతూ ..నాటకరంగం నుంచి వచ్చిన వారు పరిశ్రమలో గొప్ప నటులుగా ఎదిగారని, ఈ నేపథ్యంలో సినిమా చేయడం చాలా గొప్ప విషయమని, ఇలాంటి మంచి సినిమాలను ప్రోత్సహించాలని అన్నారు. అన్ని కళల్లో నాటకం గొప్పదని, నాటకం బ్యాక్‌డ్రాప్‌లో ఫ్యామిలీ డ్రామా, లవ్‌స్టోరీ కలబోసి ఈ సినిమా చేశానని, చూసిన వారందరూ మంచి ప్రయత్నమని అభినందిస్తున్నారని దర్శకుడు అర్జున్ సాయి తెలిపారు. విడుదలైన అన్ని కేంద్రాల్లో మంచి స్పందన లభిస్తున్నదని నిర్మాత సురేష్ పాటిల్ పేర్కొన్నారు.

Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. **EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.**